దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాలమేడలు,రంగులగోడలు కాదు, పౌరుల నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి

- మహాత్మ గాంధీ

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 219 | ఆదివారం 01 ఫిబ్రవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## 'అన్ని రంగాల్లో' సంబంధాల విస్తరణ

- భారత్-వెనిజులా అంగీకారం
- మోడీ-డెల్సీ రోడ్రిగెజ్ ఫోన్ సంభాషణ



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:

భారత్-వెనిజులా ద్వైపాక్షిక సంబంధాలను ఇంధన (ఎనర్జీ) సహా అన్ని రంగాల్లో విస్తరించేందుకు ప్రధాని మోడీ, వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ అంగీకరించారు. శుక్రవారం జరిగిన టెలిఫోన్ సంభాషణలో ఇరువురు నేతలు వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్

- మిగతా 2లో..

## నేడు కేంద్ర బడ్జెట్

- 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయంపై దృష్టి సారించే అవకాశం
- వృద్ధికి ఊతమిస్తూనే ఆర్థిక క్రమశిక్షణ పాటించడంపై ప్రభుత్వం దృష్టి
- ప్రధాని మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌కు 9వది
- ఈసారైనా రాష్ట్రానికి ప్రాధాన్యత లభించేనా?

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం :

కేంద్ర ప్రభుత్వం నేడు (ఆదివారం) పార్లమెంటులో 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీంతో వరుసగా తొమ్మిదవ సారి ఆమె బడ్జెట్ ప్రవేశపెట్టినట్టు అవుతుంది. ఈ సందర్భంగా ఆమె గంట నుండి గంటన్నర సేపు ప్రసంగించే అవకాశం ఉందని భావిస్తున్నారు. బడ్జెట్ ప్రతిపాదనల కోసం ప్రజానీకంతో పాటు మార్కెట్ వర్గాలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.




వ్యక్తిగత ఆదాయపు పన్ను ఉపశమనం, కృత్రిమ మేధస్సు (ఎఐ)కు ప్రోత్సాహంతో పాటు రక్షణ రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించే అవకాశం ఉందన్న

- మిగతా 2లో..

## ఆర్థిక అసమానతలు తగ్గేలా కూటమి ప్రభుత్వ విధానాలు

- కుప్పం పర్యటన లో చంద్రబాబు వెల్లడి
- పేదలు ఎదగాలంటే పారిశ్రామికవేత్తలు కావాలి
- ఎంఎస్ఎంఈలు స్థాపించే డ్వాక్రా మహిళలకు బ్యాంకర్ల సహకారం అవసరం
- వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు సమావేశం



కుప్పం- సూర్య వాస్తవం :

పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు. వారిని అన్ని విధాలా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వ విధానాలు ఉంటాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం వివిధ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖీ అయ్యారు. పీ4 పథకంలోని బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ప్రతినిధులతో సీఎం సమావేశం నిర్వహించారు. అలాగే వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ పథకంలోని లబ్ధిదారులతో సంభాషించారు. అలాగే ప్రజా వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. టెక్నాలజీ వినియోగంతో వాతావరణం అంచనాలు, రియల్ టైమ్ డేటా ఎనలిటిక్స్ వంటి అంశాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. వైద్య సేవలను ప్రజల్లోకి మరింత అందించడం.. స్క్రీనింగ్ టెస్టులకు సంబంధించిన స్టాల్స్ సందర్శించారు. ఈ ఏడాదిలో సంజీవని ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. డ్వాక్రా మహిళల ద్వారా పశుపోషణ చేపట్టి సాధికారత సాధించేలా కార్యక్రమం చేపడుతున్న స్టాల్ సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడ పలువురు పాడి రైతులతో సంభాషించారు. ఆధార్ మాదిరిగా పశువుల కోసం రూపొందించిన గోధార్ ప్రాజెక్టు ప్రగతి ఎంత వరకు వచ్చిందని సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. పాడి రైతులకు తక్కువ ధరలో దాణా లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పుట్టిన దూడలను తాము వెంటనే అమ్మేస్తామని సీఎంకు పాడి రైతులు చెప్పారు. పుట్టిన దూడలను వెంటనే అమ్మేసుకోకుండా ప్రత్యామ్నాయ విధానాలను అందుబాటులోకి

- మిగతా 2లో..



## తెలంగాణ రైజింగ్‌కు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

- హార్వర్డ్ వర్సిటీ విద్యార్థులతో రేవంత్‌రెడ్డి
- ఏఐ పాలసీ సింపోజియం ప్రారంభోత్సవానికి సీఎంకు ఆహ్వానం

హైదరాబాద్ - సూర్య వాస్తవం

తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులను ఆహ్వానించారు. అమెరికా పర్యటన చివరి రోజు శనివారం హార్వర్డ్ వర్సిటీలోని విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులు, ఇతర వర్సిటీల విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.

- మిగతా 2లో..

## పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు భేటీ

7లో

## బుల్లితెర తారలు దిగివచ్చిన వేళ

- డిస్కవర్ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం

8లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## పర్యావరణ పరిరక్షణకు కుప్పం నుంచే శ్రీకారం

- పేదలకు సేవలో కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




శాంతిపురం- సూర్య వాస్తవం:

పర్యావరణ పరిరక్షణ కోసం కుప్పం నుంచి శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.తన మూడు రోజుల కుప్పం పర్యటన లో భాగంగా శనివారం శాంతి పురం మండలం తులసి నాయనపల్లి ప్రజా వేదిక సభలో ముఖ్య మంత్రి మాట్లాడారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ కుప్పంలో 5555 సూపర్ ఇ-సైకిళ్లను మహిళలకు అందచేశామన్నారు. గతంలో ఒకేసారి పెద్దమొత్తంలో సైకిళ్లను డెలివరీ చేసిన రికార్డును తుడిచి పెట్టి కుప్పంలో చరిత్ర సృష్టించామని తెలిపారు. ఈ-సైకిళ్ల వల్ల రాబోయే కాలంలో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ-సైకిళ్లకు సూపర్ సైకిల్ అనే పేరు పెట్టాం. 60 కిలో మీటర్ల వరకు ఈజీగా సైకిల్ మీద వెళ్లి పని చేసుకోవచ్చు. సైకిల్ ఎక్కడికైనా దూసుకెళ్తుంది అదే ఈ సూపర్ సైకిల్. మొన్నటి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేశారు. ఇప్పుడు ఆ సైకిల్ ద్వారా మీ ఆరోగ్యం బాగుండేలా చూస్తున్నాం. కాలుష్యం తగ్గించేలా కృషి చేస్తున్నామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, మహిళల సాధికారతే లక్ష్యంగా 5,500 ఈ-సైకిళ్లు పంపిణీ చేశాం.అందుకు తన నియోజకవర్గం

- మిగతా 2లో..




## అంబటి రాంబాబు అరెస్ట్

- సీఎం చంద్రబాబుపై వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి అరెస్ట్
- టీడీపీ నేత బాజీ చౌదరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు
- అంబటి ఇంటి వద్ద 6 గంటలకు పైగా టీడీపీ శ్రేణుల నిరసన, ఆందోళన
- తీవ్ర ఉద్రిక్తతల మధ్య అంబటిని వజ్రవాహనంలో తరలించిన పోలీసులు
- అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపీ మంత్రులు, నేతలు

2లో

# 'అన్ని రంగాల్లో' సంబంధాల విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

సాంకేతికత, ఆరోగ్యం, వ్యవసాయం, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించుకున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వెనిజులా అధ్యక్షుడిగా ఉన్న నికోలస్ మదురో ను ఈనెల ప్రారంభంలో అమెరికా బలగాలు నిర్బంధించిన్యూయార్క్‌కు తరలించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆ దేశ ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగెజ్.. తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తాజాగా ఆమె ప్రధాని మోడీకి ఫోన్ చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను 'అన్ని రంగాల్లో మరింత లోతుగా విస్తరించేందుకు' పరస్పర అంగీకారం కుదిరిందని మంత్రిత్వ శాఖ వివరించింది. ఇరునేతలు గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా చర్చించారనీ, ఈ రంగంలో సన్నిహిత సహకారం అవసరమని వారు స్పష్టం చేసినట్టు పేర్కొన్నది. భవిష్యత్తులోనూ సంప్రదింపులు కొనసాగించేందుకు ఇరువురు నేతలు అంగీకరించారు. ఈ ఫోన్ కాల్ విషయాన్ని ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో వెల్లడిస్తూ.. ద్వైపాక్షిక సంబంధాలను రాబోయే కాలంలో మరింత ముందుకు తీసుకెళ్లే విషయంపై చర్చించినట్టు వివరించారు. డెల్సీ రోడ్రిగెజ్ కూడా ఇద్దరి మధ్య జరిగిన సంభాషణను స్నేహపూర్వకమైనది, మానవీయ, ఆధ్యాత్మిక అనుబంధంతో నిండినదని పేర్కొంటూ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. గనుల్లో, ఆటోమొబైల్ రంగాల్లో సహకారం గురించి కూడా చర్చ జరిగినట్టు ఆమె వివరించారు. వెనిజులా శాంతి, సార్వభౌమత్వం, స్వాతంత్ర్య పరిరక్షణకు భారత్ మద్దతిస్తుందన్న హామీని మోడీ పునరుద్ఘాటించారని పేర్కొన్నారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్ట్, తదనంతర పరిణామాలు, భారత్-అమెరికా మధ్య ఉద్రిక్త సంబంధాలు, రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన 50శాతం సుంకాల నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవటం గమనార్హం.

## తెలంగాణ రైజింగ్‌కు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

(మొదటిపేజీ తరువాయి)

లీడర్‌షిప్, ఆర్థిక వృద్ధి, స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ సమస్యలు, రైతులు, మహిళలు, యువత సాధికారిత,సంక్షేమం తదితర అనేక అంశాలపై విద్యార్థులు సీఎం రేవంత్‌తో మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలు, ఉద్దేశ్యాలను విద్యార్థులకు సిఎం వివరిం చారు. తెలంగాణ రైజింగ్‌లో భాగస్వామ్యం కావాలని కోరారు. నాయకత్వం, దార్శనికతపై క్లాసులు తీసుకో వాలని విద్యార్థులు కోరగా.. హార్వర్డ్ వర్సిటీలోని ప్రముఖ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లను బోధన చేయడమే ఉత్తమమని సీఎం వారితో అన్నారు. భారతదేశ అభివృద్ధిలో తెలంగాణ నాయకత్వ పాత్ర పోషిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్నదని సీఎం వివరించారు. తెలంగాణ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని సమావేశానికి హాజరైన విద్యార్థులు సీఎంకు హామీ ఇచ్చారు.

**ముఖ్యమంత్రికి అరుదైన గౌరవం**

హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ మార్చిలో నిర్వహించే తొలి ఎఐ పాలసీ సింపోజియంను ప్రారంభోత్సవానికి హాజరుకావాల్సిందిగా హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ డీన్ జెరెమీ వైన్‌స్టీన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. సీఎం స్పందిస్తూ, హైదరాబాద్ నుండి వర్చువల్‌గా హాజరవుతానని తెలిపారు. కాగా, హార్వర్డ్ వర్సిటీలో ఇటువంటి అకడమిక్ ప్రోగ్రాం ప్రారంభ ఆహ్వానం అందుకున్న తొలి భారతీయ నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి కావడం విశేషం.

## అంబటి రాంబాబు అరెస్ట్

- సీఎం చంద్రబాబుపై వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి అరెస్ట్
- టీడీపీ నేత బాజీ చౌదరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు
- అంబటి ఇంటి వద్ద 6 గంటలకు పైగా టీడీపీ శ్రేణుల నిరసన, ఆందోళన
- తీవ్ర ఉద్రిక్తతల మధ్య అంబటిని వజ్రవాహనంలో తరలించిన పోలీసులు
- అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపీ మంత్రులు, నేతలు



గుంటూరు- సూర్య వాస్తవం

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని నవభారత్ నగర్ లోని నివాసం నుంచి ఆయనను తీవ్ర ఉద్రిక్తత మధ్య పోలీసు వాహనంలోకి ఎక్కించి తరలించారు. వివరాల్లోకి వెళితే, గుంటూరులో తిరుమల లడ్డూల్లో నెయ్యి కల్తీ జరిగిందంటూ టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వివాదంపై స్పందిస్తూ అంబటి రాంబాబు ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రమైన, అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు గుంటూరులోని అంబటి నివాసం వద్దకు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. దాదాపు 6 గంటలకు పైగా నిరసన కొనసాగింది. ఈ క్రమంలో ఆయన ఇంటిపై రాళ్లు రువ్వడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నల్లపాడు పోలీసులు అంబటిపై కేసు నమోదు చేశారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ, పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి ప్రత్యేక వజ్రవాహనంలో అక్కడి నుంచి తరలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు కూడా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అంబటి వ్యాఖ్యలను మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, హోం మంత్రి అనిత, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. అంబటి వ్యాఖ్యలు 'దుర్మార్గం', 'నీచం' అని అభివర్ణిస్తూ, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నేడు కేంద్ర బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చిన తరువాత ఫిబ్రవరి ఒకటవ తేదిన బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఒకటవ తేది ఆదివారం వచ్చినప్పటికీ అదే రోజు బడ్జెట్‌ను ప్రతిపాదించాలని నిర్ణయించారు.

ఈసారైనా నిధులు దక్కేనా?

రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌పై గంపెడు ఆశలు పెట్టుకుంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉండటంతో ఈ సారైనా భారీగా నిధులు కేటాయిస్తారన్న అశాభావాన్ని టిడిపి నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సహా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సహా అరడజనకు పైగా కేంద్ర మంత్రులతో సమావేశం అయ్యారు. బడ్జెట్‌లో తమ రాష్ట్రానికి ప్రాధన్యత ఇవ్వాలని, అలాగే విభజన అంశాల అమలుకు ఆర్థిక మద్దతు ఇవ్వాలని కోరారు. ఇటీవల జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు.

**గత బడ్జెట్‌లో ఇలా....**

గత బడ్జెట్‌లో రాష్ట్రానికి పెద్దగా కేటాయింపులు చేయలేదు. విభజన చట్టం హామీలను విస్మరించింది. జాతీయ విద్యా సంస్థలకు కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వేజోన్, ఎన్‌ఐటి, ఐఐటి, ఐఐఎం, ఐఐఎస్‌ఇఆర్, ట్రిపుల్ ఐటి, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, వైజాగ్, విజయవాడ మెట్రో, రాజధాని నిర్మాణానికి నిధులు ఊసేలేదు. 2025-26 బడ్జెట్‌లో కేంద్రం నుంచి ఏకంగా 73 వేల కోట్లకుపైగా నిధులు వస్తాయని రాష్ట్ర బడ్జెట్‌లో పొందుపరిచారు. ఇందులో పన్నుల్లో వాటాగా 40,807 కోట్లు, గ్రారట్లుగా 32,284 కోట్లు వస్తాయని ఆశిరచారు. అయితే డిసెంబర్ వరకు కేవలం 37,617 కోట్లు మాత్రమే రాష్ట్రానికి వచ్చాయి. కాగా, 73 వేల కోట్ల వరకు వస్తాయని ఆశిరచగా, కేంద్రం తన బడ్జెట్‌లో 41,153 కోట్లు మాత్రమే కేటాయిరపులు చేయడం గమనార్హం. ఇలా రాష్ట్ర ఆశలపై ఎప్పుడూ కేంద్రం నీళ్లు జల్లుతుండడంతో పథకాల అమలుకు ఇబ్బరదులు కలుగుతున్నట్లు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**'ఉపాధి'కి ఆసరా లభించేనా**

2025-26 కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన నివేదికలో అత్యధికంగా పంచాయితీరాజ్ శాఖకు 20,313 కోట్లు కేటాయింపులు జరిగాయి. అయితే ఈసారి జాతీయ ఉపాధి హామీ విధానాన్ని మార్పు చేస్తూ జి రామ్ జి అంటూ కొత్త విధానాన్ని తీసుకురావడం వల్ల రాష్ట్రానికి ఆర్థికంగా అన్యాయం జరుగుతుందని ఇప్పటికే అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు కొత్త విధానంలో ఆ నష్టాన్ని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటారా లేక కోతలు విధిస్తారా అన్నది చూడాల్సి ఉంది. ఇదే సమయంలో రాజధాని నిర్మాణం, పోలవరం భాధ్యత మాదే అని కేంద్రం చెబుతున్న తరుణంలో వాటిని గతేడాది కన్నా నిధులు ఎంతవ రకు పెంచుతారన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది మున్సిపల్ శాఖకు కేవలం 1,569 కోట్లే కేటాయించారు.

ఇందులోనే రాజధాని నిర్మాణానికి కూడా కొంత ఖర్చు చేయాల్సి వచ్చిందని అధికారులు చెబుతు న్నారు. అలాగే నీటిపారుదల శాఖకు కూడా 6,214 కోట్లు కేటాయించడం గమనార్హం. ఈ కేటాయింపుల్లో కూడా కోతలు కనిపిస్తుండడంతో వచ్చే మూడు నెలలు ఎంత నిధులు వస్తాయి. 2026-27 ఆర్థిక సంవత్స రానికి ఎంత కేటాయింపులు ఉంటాయన్నదానిపైనే అధికారులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# ఆర్థిక అసమానతలు తగ్గేలా కూటమి ప్రభుత్వ విధానాలు







(మొదటిపేజీ తరువాయి)

తీసుకురావాలని సీఎం ఆదేశించారు. దాణాకు ఇబ్బంది లేకుండా గడ్డి పండించాలని సీఎం పాడి రైతులకు సూచించారు. ఇప్పుడు కుప్పంలో నీటికి ఇబ్బంది లేదు కాబట్టి గడ్డి పెంపకం మీద దృష్టి పెడతామని పాడి రైతులు చెప్పారు.

**బంగారు మిత్రలతో బంగారు కుటుంబాలకు అవగాహన**

కుప్పం నియోజకవర్గంలోని పీ4 పథకంలో భాగంగా ఎంపికైన బంగారు కుటుంబాలు-మార్గదర్శులతో సీఎం సమావేశ మయ్యారు. కుప్పంలోని మూడు మండలాలను దత్తత తీసుకున్న మెఘా ఇంజనీరింగ్, అదానీ ఫౌండేషన్, టీవీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. రామకుప్పం మండలంలో ప్రస్తుతానికి 100 కుటుంబాలకు జీవనోపాధి చూపించామని మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధి తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి వారికి మేఘా ఇంజనీరింగ్ సంస్థలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. బంగారు కుటుంబాలకు ఆదాయం పెంచేలా చర్యలు చేపడుతున్నా మని ఎంఈఐఎల్ ప్రతినిధి వెల్లడించారు. ప్రతి వంద కుటుంబాలకు ఓ బంగారు మిత్రను నియమించు కున్నామని వారి ద్వారా బంగారు కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్నా మని మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధి వివరించారు. ప్రస్తుతానికి 30 కుటుంబాలను గుర్తించి వారికి చేయూత ఇచ్చామని టీవీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి తెలిపారు. మరికొంత మంది బంగారు కుటుంబాలను అడాప్ట్ చేసుకుంటామని టీవీఎస్ తెలిపారు. తమ ప్లాంట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పీ4 పథకం తెచ్చినందుకు సీఎం చంద్రబాబుకు బంగారు కుటుంబాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. తల్లిని వదిలి ఉపాధి కోసం వేరే ప్రాంతానికి వెళ్లే అవసరం లేకుండా స్థానికంగా ఉపాధి పొందుతున్నామని లబ్దిదారులు సీఎంకు వివరించారు. పీ4 పథకంతో తమ జీవితాలు బాగుపడుతున్నాయని లబ్దిదారులు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..." బంగారు కుటుంబాలకు అహగాహన కల్పించేలా బంగారు మిత్రలను నియమించుకోవడం మంచి పరిణామం. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఏ మేరకు వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయొచ్చో చూడండి. దశలవారీగా పేద కుటుంబాలను వృద్ధిలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జరగాలి. ఆర్థికంగా ఆదుకోవటంతో పాటు అక్షరాస్యత పెంచేలా చూడాలి, ఉపాధి కల్పించాలి. ఉద్యాన, డైరీ, సెరీ కల్చర్ లాంటి వివిధ రకాల ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి. భూమిలేని వారికి పశువుల పెంపకం లాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపండి. 500-700 కుటుంబాలను క్లస్టర్ గా మార్చి పర్యవేక్షణ చేపడితే మార్పు కనిపిస్తుంది. సమాజంలో అసమానతలను తగ్గించే ఉద్దేశ్యంతో పీ4 అమలు చేస్తున్నాం. ఆదాయార్జనకు వివిధ రకాల మోడళ్లను అమలు చేయటం ద్వారా పేదల సంపద పెంచొచ్చు. మల్టిపుల్ అప్రోచ్ విధానంలో బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను కూడా ఇంటిగ్రేట్ చేసుకోండి. త్వరలోనే యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో పేద, ధనికా తేడా లేకుండా 2.50 లక్షల వరకూ ఉచితంగా వైద్య సేవలు అందేలా ప్రణాళిక చేశాం. కుప్పంలో ఏర్పాటు కాబోయే పరిశ్రమలతో 40 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది."అని ముఖ్యమంత్రి వివరించారు.

**దళారుల ఇబ్బందులు తప్పాయి**

మరో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూయర్ కార్యక్రమ లబ్దిదారులతో, వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఎంఎస్ఎంఈ సంస్థలు చేస్తున్న కార్యకలాపాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రభుత్వం ప్రారంభించిన వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో తమకు లాభం చేకూరిందని పలువురు లబ్దిదారులు సీఎంకు వివరించారు. డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్న తాము చేస్తున్న వ్యాపారాలను ఈ పథకం ద్వారా విస్తరించుకుంటున్నామని లబ్దిదారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంలో తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు దళారులను ఆశ్రయించాల్సి వచ్చేదని ఇప్పుడు వన్ ఫ్యామ్లీ వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానం ద్వారా పారిశ్రామికవేత్తగా మారిన తర్వాత దళారుల బారిన పడకుండా తమ ఉత్పత్తులను తామే అమ్ముకోగలుగుతున్నామని పలువురు మహిళలు సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..." ఎంఎస్ఎంఈలకు 95 శాతం మేర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి గ్యారెంటీ ఇస్తున్నాం. డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాల్ని చెల్లించటంలో ముందున్నాయి. డ్వాక్రా రుణాల్లో కేవలం కేవలం 2 శాతమే నిరర్థక ఆస్తులుగా మారుతున్నాయి. ఎంఎస్ఎంఈలు స్థాపిస్తున్న డ్వాక్రా మహిళలకు బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలి. అరకు కాఫీని కూడా ప్రమోట్ చేసేలా కార్యక్రమాలు చేపట్టాలి. టీ స్టాల్ చైన్స్ ఏర్పాటుకు సహకారం అంది స్తాం. ఉత్పత్తుల మార్కెటింగ్, బ్రాండ్ ప్రమోషన్, క్వాలిటీ, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పై లబ్దిదారులు దృష్టి పెట్టాలి. అందరి ఆదాయం పెరగాలి. సంపద అందరికీ దక్కాలి. ఆర్థిక అసమానతలను రూపుమాపేలా వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానం ద్వారా కృషి చేస్తున్నాం." అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్య క్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కుప్పం నుంచే శ్రీకారం





(మొదటిపేజీ తరువాయి)

నుంచి శ్రీకారం చుట్టా మన్నారు. 24 గంటల్లో 5555 ఈ-సైకిళ్లు లబ్ధిదారులకు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇది కేవలం రికార్డ్ కాదని కుప్పం అభివృద్ధిలో సరికొత్త ప్రయాణమని తెలిపారు. లబ్ధిదారుల్లో చాలా మందికి ఈ-సైకిళ్లు ఎంతో సహాయకారిగా ఉంటాయి. విద్యార్థులు తక్కువ ఖర్చుతో సురక్షిత ప్రయాణానికి వీలు కలిగింది. నెలకు ఒక్కో కుటుంబానికి దీని ద్వారా రూ.1,000 నుంచి 1,500 వరకు ఆదా అవుతుందన్నారు. మహిళలకు సమయం కలిసి రావడంతో పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని భావిస్తున్నానన్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా పర్యావరణానికి మేలు చేస్తుందని చెప్పారు. కాలుష్య రహితంగా కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని ఎప్పుడూ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేయాలని కోరారు. అప్పుడే అభివృద్ధి జరుగుతుందని, ఫలితాలు అందరికీ దక్కుతాయని అన్నారు. అంతకు మునుపు ఆయన కొండపల్లి వద్ద ఉన్న తన స్వగృహం నుంచి ఈ సైకిల్ నడుపుతూ సభావేదిక వద్దకు చేరుకున్నారు. మధ్య మధ్యలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

# సంపాదకీయం

## పాత నేతలు వర్సెస్ కొత్త లీడర్లు

### - తెలుగు తమ్ముళ్ల మధ్య తగవులు



తెలుగుదేశం తన చరిత్రలోనే ఎన్నడూ లేని రీతిలో అత్యధిక సీట్లను సాధించి ఏపీలో మళ్లీ అధికారంలోకి వచ్చింది. ప్రత్యర్థి వైసీపీను నేలకరిపించడమే కాదు.. కేంద్రంలోనూ అనుకూల వాతావరణం రావడంతో ఆ పార్టీ ఎప్పుడూ లేనంత స్ట్రాంగ్‌గా ఉంది. కానీ పార్టీ కార్యకర్తల్లో ఎక్కడో ఆవేదన.. సీనియర్లలో ఎందుకో అసంతృప్తి. ఆత్మగౌరవ నినాదానికి ప్రతిరూపమైన తెలుగుదేశం సోల్.. దెబ్బతింటోందా.. అన్న ఆలోచన కల్ట్ తెలుగుదేశం అభిమానుల్లో కలుగుతోంది.తెలుగుదేశం? అత్యంత విజయవంతమైన, దేశంలోని అతిపెద్ద రీజనల్ పార్టీ. 44 ఏళ్ల క్రితం ప్రారంభమైన తెలుగుదేశానికి కార్యకర్తలే అసలైన బలం. సైద్ధాంతిక పునాదులతో నిర్మితమైన ఆ పార్టీ కాలానుగుణంగా వస్తున్న మార్పులతో సతమతమవుతోందా అనిపిస్తోంది. కొత్త లీడర్ల ప్రవేశం.. ఇతర పార్టీ నేతల సాంగత్యం.. నేతల్లో తగ్గిపోతున్న ఎమోషన్.. ఇవన్నీ కార్యకర్తలకు కాస్త కష్టం కలిగిస్తున్నట్లుగానే ఉంది. పార్టీలోనే కొందరి సీనియర్ నేతల సణుగుళ్లు కూడా అందుకు నిదర్శనమే..!తెలుగుదేశం అనేది బలమైన భావోద్వేగాలతో నిర్మితమైన ప్రాంతీయ పార్టీ.. కార్యకర్తల్లో ఉద్వేగం.. అంకిత భావం ఎక్కువ. వ్యక్తుల కంటే పార్టీ ఎక్కువ అనే ఫీలింగ్ ఆ పార్టీకి ఇంధనం. అందుకే ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తట్టుకుంది. నాలుగు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ఇంకా నిలబడగలిగింది. అయితే కాలానుగుణంగా వస్తున్న మార్పులు పార్టీ కట్టును తప్పిస్తున్నాయా అనిపిస్తోంది. ముఖ్యంగా ఈసారి ఎన్నికల తర్వాత తెలుగుదేశంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా బయటపార్టీల నుంచి తీసుకున్న నాయకుల వల్లనైతేనేమి.. తెలుగుదేశంలో పైస్థాయి నాయకత్వం నుంచీ కిందిస్థాయి వరకూ కాలక్రమేణా జరిగిన నాయకత్వ మార్పుల వల్లనైతే నేమి ఒకప్పటి గాఢత తగ్గిందనేది వాస్తవం.కోర్ తెలుగుదేశానికి అధికారంలో భాగస్వామ్యం దక్కడం లేదనడానికి ఓ చిన్న ఎగ్జాంపుల్ మంత్రివర్గ కూర్పే. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి మినహా.. 24మంది మంత్రులు ఉన్నారు. వీరిలో మిత్రపక్షాలకు చెందిన నలుగురూ కొత్తమంత్రులే. వారని మినహాయిస్తే.. మిగిలిన 20మంది మంత్రుల్లో పాతవారు కేవలం ఆరుగురు. అంటే మిగిలిన 14మంది కొత్తవారే. ఇందులో ఇతర పార్టీల్లోకి వెళ్లొచ్చిన వాళ్లు.. యాక్టివ్‌గా లేని వాళ్లు ఉండటం తెలుగుదేశం కార్యకర్తలకు అప్పుడే నచ్చలేదు. కొత్త నాయకత్వం పేరుతో పార్టీ ఆజెండను ఏమాత్రం అర్థం చేసుకోని వారికి అప్పగించారనే విమర్శలున్నాయి. ఇక కొంతమంది మంత్రులు "ఏ కోటాలో" మంత్రి పదవి దక్కించుకున్నారో తెలీదు కానీ .. అసలు వాళ్లకి పార్టీతో కిందిస్థాయిలో కనెక్షన్ లేదు.పార్టీని కాపాడటానికో.. లేక ఆర్థిక పరిపుష్టి కలిగించడానికో.. లేక ప్రత్యర్థి పార్టీని బలహీనపరచాలన్న లక్ష్యంతోనో కొన్ని నిర్ణయాలు జరిగాయి. వీటివల్ల తెలుగుదేశంలో ఎప్పటి నుంచో ఉన్న సీనియర్లు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. పార్టీ అధికారంలోకి వచ్చినా.. తాము గెలిచినా కూడా కొంతమంది పార్టీ నేతలు 'త్యాగం' చేయాల్సి వచ్చింది. చాలా నియోజకవర్గాల్లో పొత్తుల వల్ల అడ్జెస్ట్‌మెంట్‌లు, బయట నుంచి తీసుకున్న వారి వల్ల కలిగిన ఇబ్బందులు ఇలా అనేక రూపాల్లో కొన్నాళ్లుగా ప్రతిస్పందనలు వస్తూనే ఉన్నాయి.తెలుగుదేశంలో పార్టీని ఓన్ చేసుకుని ? పార్టీ లైన్‌పై చాలా కచ్చితంగా ఉండే నేతలు కొంతమంది ఉన్నారు. అయ్యన్నపాత్రుడు పార్టీ అధికారంలో లేనప్పుడు.. తన వాయిస్‌ను బలంగా వినిపించారు. ఇతర పార్టీల నేతలకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని అంతగా ఇష్టపడరు. ఈ మధ్య ఆయన కుమారుడు కూడా నేరుగా ఇలాగే మాట్లాడారు. "వైసీపీ వాళ్లకి వంగి దండాలు పెట్టాల్సిన ఖర్మ లేదన్నారు.." టీడీపీలో మరో నేత చింతమనేని ప్రభాకర్ ఫైర్‌బ్రాండ్. పార్టీ లైన్ విషయంలో పక్కాగా ఉంటారు. ఆయనకు కూడా ఏలూరు జిల్లాలో సమస్యలు వచ్చాయి. మంత్రి పార్థసారథి కొంతమంది వైసీపీ నేతలను పార్టీలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారంటూ చిరాకుపడ్డారు. పార్టీ పుట్టినప్పటి నుంచీ ఉన్న వాళ్లలో ఇప్పటికీ కొనసాగుతున్న వారిలో అయ్యన్న, బుచ్చయ్య చౌదరి ఉన్నారు. వయసు మీద పడుతున్నా తనకు మంత్రి పదవి రాకపోవడంపై బుచ్చయ్య చాలా సార్లు ఆవేదన చెంది.. ఇక తనకు రాదని డిసైడై పార్టీలో స్తబ్ధుగా ఉంటున్నారు. అయితే ఆయన కూడా ఈమధ్య కొంతమంది "జూనియర్లు" తనకే సలహాలు ఇస్తున్నారంటూ చిటపటలాడారు. పార్టీ పుట్టినప్పటి నుంచీ ఉన్న మరో నేత యనమల కూడా సైడ్‌లైన్ అయిపోయారు. ఆయన కూడా అప్పడప్పుడూ కనిపించీ.. కనిపించనట్లు అసంతృప్తి బయటపెడుతూనే ఉంటారుతెలుగుదేశం అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ఆ పార్టీ నాయకత్వం చాలా పటిష్టంగా ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు దేవేందర్ గౌడ్, ఎర్రన్నాయుడు, యనమల, అయ్యన్న వంటి సీనియర్లు పార్టీకి వెన్నుదన్నుగా ఉండేవారు. 2004-14 ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. పయ్యావుల, ధూళిపాళ్ల, దేవినేని రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు పార్టీకి స్ట్రైకింగ్ ఫోర్సుగా ఉండేవారు. కానీ 2014 నుంచే పార్టీ ఫంక్షనింగ్‌లో చాలా మార్పులు వచ్చాయి. సీనియర్లు పార్టీని డిఫెండ్ చేయడం మానేశారు. మంత్రి పదవి రావడం లేదన్న అసంతృప్తి వల్ల ధూళిపాళ్ల రాష్ట్ర కార్యాలయానికి రావడమే మానేశారు. తనను పక్కన పెట్టారని దేవినేని కూడా అంతంత మాత్రంగానే ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ నుంచి ఏదైనా విమర్శ వస్తే.. ఇప్పుడు పార్టీ తరపున మాట్లాడటానికి వంగలపూడి అనిత తప్ప ఎవరూ లేరు. ఇంకా ఎంత దైన్యస్థితి అంటే ఏదైనా మంత్రిత్వ శాఖకు సంబంధించిన విషయాలపై ఆరోపణలు వస్తే.. అన్నింటికీ చంద్రబాబో.. లోకేషో ఆన్సర్ చేసుకోవాలి తప్పితే.. ఆ మంత్రుల జాడ ఉండదు.ఇలాంటి పరిణామాలతో పార్టీ కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు. లీడర్ల కన్నా పార్టీనే నమ్మే కార్యకర్తలు తెలుగుదేశంలో ఎక్కువగానే ఉంటారు. అలా పార్టీతో మమేకం అయిన స్థానిక నాయకత్వంతో వాళ్లు కలవగలుగుతారు కానీ.. మిక్స్‌డ్ కల్చర్ వాళ్లకు కాస్త ఇబ్బందిగానే ఉంది. ఇంక కొన్ని చోట్ల అయితే పార్టీని పూర్తిగా గాలికొదిలేసి సంపాదించడమే టార్గెట్ గా ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఇందుకోసం అప్పటికే వాటిలో పాతుకుపోయిన వైసీపీ వాళ్లలో సెటిల్ చేసుకున్న చెట్టాపట్టాలు వేసుకోవడం టీడీపీ హార్డ్‌కోర్‌కు మింగుడు పడటం లేదు. పార్టీలో జరుగుతున్న పరిణామాల గురించి ఓ పాత నాయకుడిని కదిలిస్తే?" ఇవన్నీ చిన్న సార్‌కు.. పెద్దసార్‌కు తెలీకుండానే జరుగుతున్నాయా.."?అన్నారు.ఏ పార్టీలో అయినా కొత్త నాయకత్వం రాక తప్పదు. అది బయట నుంచైనా రావొచ్చు.. లేక అంతర్గతంగానే మారొచ్చు. కానీ ఆ మార్పు అనేది పార్టీ ఆత్మను దెబ్బతీయకూడదు. ముఖ్యంగా ఆత్మగౌరవ నినాదంతో వచ్చిన తెలుగుదేశంలో..!

# ఆసియా తొలి మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా

### -నేడు ఆమె వర్ధంతి




అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మరియు ఇండో-అమెరికన్ మహిళ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన కల్పనా చావ్లా కొలంబియా స్పేస్ షటిల్ ప్రమాదంలో మరణించి నేటికి సరిగ్గా 23ఏళ్లు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ కొలంబియా నౌక ప్రమాదానికి గురికావడంతో అమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు ప్రాణాలు కోల్పోయారు. కల్పనా చావ్లా 1962 మార్చి 17న హరియాణాలోని కర్నాల్‌లో ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. లింగవివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహ. చిన్ననాటి నుంచే ఆకాశంలో విహరించాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1980లో అమెరికా వెళ్లారు.టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. అదే ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్షయానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు.ఆ తర్వాత యాత్ర ముగించుకుని వస్తుండగా 2003 ఫిబ్రవరి 1 న కొలంబియా వ్యోమనౌక కూలిపోవడంతో ఆమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు దుర్మరణం పాలయ్యారు. ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ జీన్ పియరీ హ్యారీసన్‌ను 1983లో కల్పన వివాహం చేసుకున్నారు. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కారాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోంది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అందజేస్తుంది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు.

# ఉపఎన్నికల దిశగా అడుగులు

**విజయవాడ - సూర్య వాస్తవం**




ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠతో సాగుతున్నాయి. అధికార కూటమి ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి మధ్య పోరు రోజురోజుకూ మరింత కఠినంగా మారుతోంది. గత దాదాపు ఇరవై నెలలుగా రాష్ట్ర అసెంబ్లీకి వైసీపీ సభ్యులు హాజరు కావడం లేదు. దీనిని అధికార పార్టీలు ఒక రకమైన అసెంబ్లీ బహిష్కరణగా అభివర్ణిస్తున్నాయి. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లోనే కాక ప్రజల్లో కూడా పెద్ద చర్చకు దారి తీసింది. ఒకవైపు వైసీపీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తుండగా, మరోవైపు సభకు రాని పార్టీకి ఆ హక్కు ఎలా ఇస్తారని కూటమి ప్రభుత్వం ప్రశ్నిస్తోంది.నిబంధనల ప్రకారం అసెంబ్లీ సభ్యుడు అరవై పని దినాలు సభకు హాజరు కాకపోతే అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరగబోయే బడ్జెట్ సమావేశాలు కీలకంగా మారాయి. ఈ సమావేశాలతో అరవై పని దినాల సంఖ్య పూర్తవుతుందని, అప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే ప్రక్రియను కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ), జనసేన పార్టీ , బీజేపీ ( కలిసిన కూటమి దీనిపై గట్టిగా ఆలోచిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.ఒకవేళ వైసీపీ ఎమ్మెల్యేలు అనర్హులైతే ఉప ఎన్నికలు తప్పవు. చట్టప్రకారం ఆరు నెలల లోపు ఉప ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. అంటే వచ్చే ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలల్లో ఈ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అప్పటికి కూటమి ప్రభుత్వం దాదాపు రెండున్నరేళ్ల పాలనను పూర్తి చేసిన దశలో ఉంటుంది. సాధారణంగా ఈ కాలంలో కొంత మేర యాంటీ ఇన్కంబెన్సీ ప్రభావం కనిపించే అవకాశముంటుంది. అయినప్పటికీ అధికార బలం, ప్రభుత్వ వనరులు కూటమికి పెద్ద అడ్వాంటేజ్‌గా మారతాయని అంచనాలు ఉన్నాయి.మరోవైపు వైసీపీ పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. ఉప ఎన్నికలు వస్తే పార్టీ ఒంటరిగా పోరాడాల్సి ఉంటుంది. పైగా "ఒకసారి గెలిచిన తర్వాత అసెంబ్లీకి రాకుండా ప్రజా సమస్యలను విస్మరించారు" అనే విమర్శలు ప్రచారంలో ప్రధాన అంశంగా మారే అవకాశం ఉంది. ఈ అంశాన్ని కూటమి జనంలోకి బలంగా తీసుకెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. దీంతో ఉప ఎన్నికల్లో అధికార పక్షానికే పైచేయి ఉంటుందని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ కూడా ఈ పరిస్థితిని తేలిగ్గా తీసుకోవడం లేదని తెలుస్తోంది. అనర్హత వేటు పడితే ఉప ఎన్నికల్లో పార్టీకి ఎంతవరకు మద్దతు ఉంటుందనే అంశంపై అంతర్గతంగా సర్వేలు చేయించిందనే ప్రచారం ఉంది. ఆ సర్వేల్లో గతంలో ఉన్న అన్ని స్థానాలు తిరిగి దక్కే పరిస్థితి లేదన్న అంచనాలు వచ్చినట్టు రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఒకవేళ సీట్ల సంఖ్య గణనీయంగా తగ్గితే అది పార్టీకి దీర్ఘకాలికంగా పెద్ద దెబ్బగా మారే అవకాశం ఉంది.ఈ మొత్తం పరిణామాల మధ్య, కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఒక సూచన చేస్తున్నారు. రాజకీయ భేషజాలను పక్కన పెట్టి అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చ చేయడమే వైసీపీకి ఉత్తమ మార్గమని వారు అభిప్రాయపడుతున్నారు. అలా చేస్తేనే కూటమి ఎత్తులకు సరైన ప్రత్యుత్తరం ఇవ్వగలుగుతుందని అంటున్నారు. లేకపోతే ఉప ఎన్నికలు జరిగితే కూటమికి నష్టమేమీ లేకుండా, వైసీపీకి మాత్రం ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందన్న భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

# వైఎస్ ఫ్యామిలీలో పాలిటిక్స్

### - అన్నా, చెల్లెళ్ల పాదయాత్ర

**కడప - సూర్య వాస్తవం**



ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రం త్వరలో ఒక అరుదైన అత్యంత ఆసక్తికరమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. వైఎస్సార్ వారసత్వ పోటీలో ఉన్న అన్నా చెల్లెళ్లు జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిల పోటాపోటీగా పాద యాత్రలకు సిద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పాదయాత్ర అనేది కేవలం ఒక ప్రచారం మాత్రమే కాదు, అది అధికార పీఠాన్ని అధిరోహించ డానికి ఒక సెంటిమెంట్, బలమైన అస్త్రం. గతంలో వైఎస్సార్, ఆ తర్వాత జగన్, షర్మిల , లోకేష్ అందరూ దీని ద్వారానే ప్రజలకు దగ్గరయ్యారు.మరోసారి అధికారం కోసం జగన్ తన పాదయాత్రను ఏడాదిన్నర ముందే ప్రకటించడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఉన్నట్లు కనిపిస్తోంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టినప్పటి నుండి వైఎస్సార్ అభిమానులను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. షర్మిల కూడా పాదయాత్రకు సన్నద్ధమవుతున్నారనే సమాచారంతోనే, జగన్ ముందస్తుగా తన యాత్రను ప్రకటించి హైప్‌ను తన వైపుకు తిప్పుకోవాలని చూస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.సాధారణంగా ఏదైనా భారీ కార్యక్రమాన్ని ముందుగా ప్రకటిస్తే దానికి ఉండే క్రేజ్ తగ్గుతుంది. అయినప్పటికీ జగన్ ఈ సాహసం చేయడం వెనుక షర్మిల అడుగులను నియంత్రించే ఉద్దేశం ఉండవచ్చని చర్చ జరుగుతోంది. జగన్ యాత్రను ప్రకటించిన తర్వాత షర్మిల కూడా అదే బాట పడితే, ఆమె జగన్‌ను అనుసరిస్తున్నారనే ముద్ర పడే అవకాశం ఉంది. అయితే, షర్మిల ఈ విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. జగన్ ప్రకటించారనే నెపంతో ఆగిపోకుండా, తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆమె ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఒకే సమయంలో అన్నాచెల్లెళ్లు ఇద్దరూ రోడ్లపైకి వస్తే ఏపీ రాజకీయం రెండు గ్రూపులుగా విడిపోయే అవకాశం ఉంది.జగన్ పాదయాత్ర ప్రధానంగా గత ఎన్నికల్లో కోల్పోయిన ప్రజాధారణను తిరిగి సంపాదించుకోవడానికి, అలాగే తన కేడర్‌లో ఉత్సాహం నింపడానికి ఉద్దేశించినది. కానీ షర్మిల వ్యూహం వేరుగా ఉంది. ఆమె జగన్ వైఫల్యాలను ఎండగట్టడమే కాకుండా, నిజమైన వైఎస్సార్ వారసురాలు నేనే అని నిరూపించు కోవాలని చూస్తున్నారు. తాజాగా ఆమె విజయవాడలో జగన్ నైజంపై చేసిన విమర్శలు దీనికి సంకేతం. జగన్ యాత్ర ప్రకటించడంపై ఆమె వేసిన సెటైర్లు చూస్తుంటే, పాదయాత్రలో ఆమె జగన్‌ను మరింత వ్యక్తిగతంగా, రాజకీయంగా ఇరకాటంలో పెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జగన్ తన పాదయాత్ర ద్వారా తన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలని చూస్తుంటే, షర్మిల మాత్రం ఆ పథకాల అమలులో జరిగిన లోపాలను, జగన్ పాలనలోని లోపాలను ఎత్తి చూపే అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు జగన్ కోసం షర్మిల పాదయాత్ర చేశారు. జగనన్న వదిలిన బాణాన్ని అని గర్వంగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు అదే బాణం జగన్‌ను గురి పెడుతోంది. ఒకే రాష్ట్రంలో, ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు నేతలు, ఒకే లక్ష్యం కోసం వేర్వేరుగా పాదయాత్రలు చేయడం భారత రాజకీయ చరిత్రలో ఒక అరుదైన ఘట్టం కాబోతోంది. వీరిద్దరి మధ్య పోరాటమే రాబోయే ఎన్నికల వరకు ఏపీ రాజకీయాల్లో హైలైట్ కానుంది. ప్రజలు ఎవరికి వారసత్వం కట్టబెడతారో వేచి చూడాలి.

## టీడీపీ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'




**పులివెందుల– సూర్య వాస్తవం:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే ధ్యేయంగా పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా భూ వివాదాలు, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు మరియు స్థానిక మౌలిక సదుపాయాల గురించి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రతి ఒక్కరిసమస్యను సావధానంగా విని పరిష్కరించడమే తమ బాధ్యతని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి, పారదర్శకమైన పాలన అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్‌లో స్వీకరించిన అర్జీలను తక్షణమే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.ల

## పాఠశాల వార్షికోత్సవానికి తులసి రెడ్డిని ఆహ్వానించిన సిబ్బంది



**వేంపల్లె – సూర్య వాస్తవం:** ఫిబ్రవరి మూడవ తేదీ మంగళ వారం వేంపల్లిలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జరుగుతుంది. ఈ వార్షి కోత్సవానికి ముఖ్య అతిథిగా రావలసిందిగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ న రెడ్డి తులసి రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీయుతులు ధర్మారెడ్డి, వెంకట మోహన్, మహబూబ్ బాషా, గోపాల్ నాయక్ ఆహ్వానించారు. తులసి రెడ్డి అంగీకరించారు.

## టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవికి శ్రీ ఆంజనేయ స్వామి చిత్రపటం బహుకరణ



**వేంపల్లె – సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవికి పసుపులేటి బాబు శ్రీ ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భం గా ఆయన బీటెక్ రవి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం బీటెక్ రవి మాట్లా డుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంలో కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోసల మురళి, కావేటి శ్రీను, గణేష్, కార్తీక్, అరుణ్, బాలు, చరణ్, జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం వద్ద ఆక్రమణలు తొలగించండి

**- జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వంగళ గోవర్ధన్ రెడ్డి**

**పులివెందుల– సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే.వెన్నవారిపల్లెలో ఉన్నటువంటి శివాలయం వద్ద కొంతమంది రోడ్డు కట్టంగా నిర్మాణాలు చేస్తున్నారని వాటిని అడ్డుకోవాలని జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంగళ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు పులివెందులలో శనివారం ఆయన ఒక ప్రకటన ఈ మేరకు విడుదల చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం చుట్టుపక్కల ఉన్నటువంటి రోడ్లు మొత్తాన్ని ఆక్రమించడం జరిగిందన్నారు. అంతేగాక ఈ రోడ్డు మార్గం గుండా శివరాత్రికి, ఉగాది, శ్రీరామ నవమి పండగల సందర్భంగా దేవతలు ఊరేగిశీపు కార్యక్రమాలు ఉం టాయని ఈ ఆక్రమణల వల్ల వాటికి భంగం వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సి ముని కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ తదితరులకు ఫిర్యాదు చేయ డం జరిగిందని ఆయన వివరించారు. వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకొని వారికి నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణాలను అడ్డుకొని కూల్చివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# ఏపీకి ఈ బడ్జెట్‌లోనైనా న్యాయం జరిగేనా?

**- నరెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా ఆంధ్రప్రదేశ్ కు న్యాయం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ న రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా అన్ని విధాల అభివృద్ధి చెందిన హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రానికి పోయింది కాబట్టి ఆ మేరకు నవ్యాంధ్రకు న్యాయం చేసేటందుకు సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో, మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా నవ్యాంధ్రప్రదేశ్‌కు మూడు వరాలు ఇవ్వడం జరిగింది. అందులో మొదటి వరం ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా అమలు చేయడం. దురదృష్టవశాత్తు 11 సంవత్సరాల అయినా ప్రత్యేక హోదా అమలకు నోచుకోలేదు. రెండవ వరం రాయలసీమ, ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వడం. 11 సంవత్సరాల అయినా ఈ ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదు . మూడవ వరం కింద అనేక అంశాలు ఉన్నాయి. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. కానీ ఏర్పాటు కాలేదు. దుగరాజపట్నం వద్ద మేజర్ వోడరేవు నిర్మించాలి..కానీ నిర్మించలేదు.రాజధానికి గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వాలి.అయినా ఇవ్వలేదు. పోలవరాన్ని సత్వరం పూర్తి చేయాలి. అయినా పూర్తి చేయలేదు. కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి.కానీ చేయలేదు. తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం విమానాశ్ర యాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేయాలి. కానీ చేయలేదు. విశాఖ మెట్రో రైల్, విజయవాడ మెట్రో రైల్ ఏర్పాటు చేయాలి. కానీ చేయలేదు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి ఇవన్నీ పూర్తయి నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయి వుండేది. కనీసం ఈ బడ్జెట్ లో నైనా కేంద్ర ప్రభుత్వం పైన చెప్పిన అంశాలను, సమస్యలను పరిష్కరించా లని తులసి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి వీటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

- ఆర్టీసీ బస్టాండ్ వద్దే రాకపోకలు కొనసాగించండి
- 50 లక్షల నిధులతో విస్తరణ పనులు
  భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు
- ఆర్టీసీ బస్టాండ్ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** రాయదుర్గం పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ఆర్టిసి బస్టాండ్ విస్తరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. రాయదుర్గం ఆర్టీసీ బస్టాండ్ లో రూ.50 లక్షలతో చేపట్టిన విస్తరణ పనులకు శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ బస్టాండులో కొత్తగా మూడు అదనంగా ఫ్లాట్ ఫారాలతో పాటు దెబ్బతిన్న ఆర్టీసీ బస్టాండ్ భవనాన్ని పునర్ నిర్మిస్తామన్నారు. ప్రస్తుతం పాత బస్టాండ్ నుండి నడుస్తున్న ఆర్టీసీ బస్సులు అన్నిటిని ఇక్కడ నుంచే బయలు దేరటానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రైవేటు బస్సులు కూడా ఇక్కడికి సమీపం నుండే బయలుదేరే విధంగా చూసుకోగలిగితే పట్టణంలో సాధ్యమైనంత వరకు ట్రాఫిక్ అంతరాయాలు తగ్గుతాయన్నారు. ముఖ్యంగా పాత బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్కు రద్దీ పెరిగిపోయి సాధారణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రైవేటు వాహనాలు, బస్సులు బళ్లారి రోడ్‌లో ఎక్కడపడితే అక్కడ ఆపుతుండడం వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్న మవుతోందన్నారు. సాయ ంత్రం వేళల్లో బళ్లారి రోడ్లో విపరీతమైన రద్దీ ఉంటుంది ఇవన్నీ పరిష్కారం కావాలంటే ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి



బస్సుల రాకపోకలు సాగిస్తే ఫలితం మెరుగ్గా ఉంటు ందన్నారు. అంతర్రాష్ట్ర సర్వీసుల విషయంలో కొన్ని సాం కేతిక సమస్యలు ఉన్నట్లు తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ అధికారులు గతంలోనే రెండు, మూడు సార్లు కూర్చొని వాటి విషయంపై చర్చిం చారన్నారు. రాష్ట్ర ఆర్టీసీ ఎండి దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. తగిన ప్రతిపాదనలతో ఇద్దరు మధ్య చర్చలు జరుగుతున్నాయని

త్వరలోనే పరిష్కారం అవుతాయని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య చర్చలు ఫలప్రదమైతే బస్సు సర్వీసుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సౌకర్యాలు మరింత పెరుగు పడతాయని, త్వరగా సమస్య కొలికి వచ్చేలా శ్రద్ధ తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి,జిల్లా. అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, టశీకశాల హనుమంతు, కురుబ ప్రశాంతి, బండి భారతి, బంగి శంకర్, వై.వెంకటేశులు, వేణు తదితరులు పాల్గొన్నారు.




## మట్టి పరీక్ష నమూనా అవగాహన

**పులివెందుల– సూర్య వాస్తవం:** పులివెందుల మండలం పెద్దరంగాపురం గ్రామంలో పులివెందుల, వేముల, లింగాల, చక్రాయపేట, వేంపల్లి మండలాలకు సంబంధించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రభుత్వం ఉత్తరుల మేరకు ఫీల్డ్‌లో మట్టిని ఏవిధంగా సేకరించాలి విధానాన్ని అవగాహన ఏర్పాటు చేసి వారికి కడప జిల్లా పకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ వారికి అవగాహన కలిగించారు. సిబ్బంది కూడా 10 గ్రాముల ప్రతి రైతు పొలంలో ఏ పోషకాలు తక్కువ ఉన్న తెలుసుకోవడానికి మట్టి పరీక్ష చాలా దోహదపడుతుందని పిచ్చలవిడిగా రసాయ నాలు వాడకండి ప్రేక్షమేరకు కావాల్సిన పోషకాలను అందించ వచ్చు ఈ మట్టి పరీక్ష చాలా ఉపయోగపడుతుందని రాష్ట్రంలోని అందరి రైతులకు ఉపయోగపడేలా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అయినా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జిల్లా నుండి భరత్, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి,ప్రతాప్, యూనిట్ ఇన్చార్జిస్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, మోడల్ మేకర్స్ పాల్గొన్నారు.



## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**- హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకుందాం**

**- ఆర్టీవో విశ్వనాథరెడ్డి**




**రాయదుర్గం– సూర్య వాస్తవం :** వాహనదారులు వెల్మెట్లను ధరించి ప్రయాణించాలని ఆర్టీవో విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి విశ్వనాథ రెడ్డి స్కూల్ బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతా అవగాహనా సదస్సు నిర్వహించారు. అందులో దాదాపు 50 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ... స్కూల్ బస్సులు పిల్లలను అధికసంఖ్యలో ఎక్కించరాదని, తప్పని సరిగా వాహనముకు సంబంధించిన అన్ని పత్రాలను సిద్ధముగా ఉంచుకోవాలని, అదే విధంగా ఫైర్ ఎక్సటింగిషేర్, ఫస్ట్ ఎయిడ్ బాక్సు తప్పనిసరిగా ఉండాలని, వాహనము బయలు దేరడానికి ముందే తగిన విధంగా బండిని తనిఖీ చేసుకొని పూర్తి సంసిద్ధతతో ఉన్నప్పుడు మాత్రమే వాహనాన్ని బయలుదేరతీయాలని అంతే కాకుండా అగ్ని ప్రమాదాలు గమనించిన వెంటనే పిల్లలను బస్సు యొక్క ఎమర్జెన్సీ ఎగ్జిట్ మరియు మెయిన్ డోర్ ద్వారా మరీ అవసరమైతే హామ్మర్ ఉపయోగించి అద్దాలు పగలగొట్టి పిల్లలను బస్సు దించవల్సిందిగా కోరారు. వారి లగేజు ఇతర సమానుల గురుంచి తరువాత మాత్రమే ఆలోచించవలెనని తెలియ జేశారు.అలాగే ఫైర్ ఎక్సటింగిశెర్ వాడకం గురుంచి ప్రతి ఒక్క డ్రైవరు తెలుసుకోవాలని, వాటిని పూర్తి కండిషన్ పెట్టుకోవాలని తెలియజేసారు.

## రహదారులపై భద్రతే

# ప్రజల జీవితాలకు, కుటుంబాలకు రక్ష

**- 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమాం**






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** రహదారులపై భద్రతే ప్రజల జీవితాలకు, కుటుంబాలకు రక్ష అని, రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మదనపల్లి బైపాస్ రోడ్డులో పిపిఆర్ ఫంక్షన్ హాల్ నందు రవాణా శాఖ ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశంలో 1989 నుండి జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను జరుపుకుం టున్నామని రహదారి భద్రతపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చాలా శ్రద్ధ పెట్టాయన్నారు. హిట్ అండ్ యాక్సిడెంట్ పథకం 2022 క్రింద హిట్ అండ్ రన్ మోటర్ ఆక్సిడెంట్ లో చనిపోతే 2 లక్షల రూపాయల పరిహారం గాయాల పాలైన వారికి 50 వేల రూపాయల పరిహారం ఇవ్వబడు తుందన్నారు రోడ్డు ప్రమాదాలలో ప్రమాదం జరిగిన వారిని గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రమాదం జరిగిన వారిని కాపాడిన వారికి 25 వేల రూపాయల నగదు బహుమతి ఇస్తున్నారని దీని ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని రక్షించే గుణం అలవాటు అవుతుందన్నారు. రహదారి ప్రమాదాలలో గాయపడిన వారికి నగదు రహిత చికిత్స పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరియు జాతీయ ఆరోగ్య సంస్థలు సమన్వయంతో అందిస్తాయన్నారు ఈ పథకం క్రింద ప్రమాదం జరిగిన వారికి ఒక్కొక్కరికి ఏడు రోజుల లోపల ఒకటిన్నర లక్షల రూపాయలు చికిత్స నిమిత్తం అందజేయబడుతుందన్నారు.

జిల్లాలో రోడ్డు భద్రతపై విస్తృత స్థాయి అవ గాహన కార్యక్రమాన్ని నెల రోజుల పాటు కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, కమర్షియల్ వాహన డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. దేశంలో ఇతర వ్యాధులతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల వల్లే అత్యధికంగా ప్రాణనష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరంలో దేశంలో లక్షల సంఖ్యలో ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని, ప్రతి గంటకు సగటున 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో సగటున ఇద్దరూ రోడ్డు ప్రమాదాల కారణంగా చనిపోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల వలన ఒకరి నిర్లక్ష్యం వల్ల ఒక్క కుటుంబమే కాకుండా రెండు మూడు కుటుంబాలు జీవి తాంతం బాధపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రమాదాల కారణంగా శాశ్వత వికలాంగత, బ్రెయిన్ ఇంజరీలు, హెడ్ ఇంజరీలు జరిగి అనేక కుటుంబాల భవిష్యత్తు నాశనం అవుతోందని తెలిపారు.

37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయడానికి పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యా సంస్థలు, ఎన్జీవోలు, పౌర వేదికలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకు ంటున్నామని స్పష్టం చేశారు. బ్రేకులు సరిగా పనిచేయని వాహనాలు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలతో రోడ్లపై ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ ఇమేజెస్ ద్వారా ప్రమాదాల డేటాను జియో ట్యాగ్ చేసి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి అవసరమైన ఇంజినీరింగ్ మార్పులు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో బాధితులకు చికిత్స అందిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. యువత సినిమాల్లో కనిపించే స్టంట్స్‌ను అను కరించకుండా, రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రతను గౌరవించడం ద్వారా తమ జీవితాలను మాత్రమే కాకుండా ఇతరుల జీవితాలను కూడా రక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించి, అనంతరం వివిధ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, ఏపీఎస్ఆర్టీసీ ఒకటవ డిపోకు చెందిన ఎస్.ఏ. పీర్, రెండవ డిపోకు చెందిన ఎస్ఎన్ భాష, ఎస్ ఖాదర్ వలీ ఆదిత్య కాలేజీ ఇంజనీరింగ్, పి. రాజు విశ్వం కాలేజ్, వి రాజేంద్ర మిట్స్ కాలేజీ, పి శ్రీనివాస్ వశిష్ట స్కూల్ వారికి బెస్ట్ డ్రైవర్లుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, డి టి ఓ కే. ప్రసాద్, ఆర్టీవో అశోక్ ప్రతాప్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారి దయాకర్, ఎన్జీవోలు, ప్రైవేటు వాహన డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కుప్పం పర్యటనలో హుషారుగా సిఎం చంద్రబాబు

**- ప్రజలతో మమేకమై.. వారి బాగోగులు అడిగి.. భరోసా ఇచ్చిన చంద్రన్న..**





**కుప్పం- సూర్య వాస్తవం:** కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. బెగ్గి పల్లెలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్న తాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకున్నారు. తనను చూసేందుకు తరలివచ్చిన మహిళలకు సీఎం చంద్రబాబు అభివాదం చేశారు. పాఠశాల విద్యార్థులుహతో ఉపాధ్యాయు లతో, కలిసి ఫోటో దిగారు.తన నియోజక వర్గం ప్రజలతో మమేకమై చాలా హుషారుగా ఆయన సామాజిక పింఛన్‌ల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అబద్దాలకు ఆయుధం చంద్రబాబు

**- న్యాయస్థానాలు నిజాలను నిగ్గు తేల్చిన అపద్దాలని చెప్పడం సిగ్గుచేటు**

**- కూటమి ప్రభుత్వానికి త్వరలో ప్రజలే బుద్ధి చెప్తారు**

**- భక్తుల మనోభావాలను పావుగా మార్చిన చంద్రబాబు నైజం: మెట్టు గోవిందరెడ్డి**





**రాయదుర్గం - సూర్య వాస్తవం :** అత్యున్నత న్యాయస్థానాలు తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వేయలేదని చెప్పినా, ప్రజలను మభ్య పెట్టేందుకు చంద్రబాబు అబద్దాలు చెప్పడం ఎంతవరకు సమంజసమని మెట్టు గోవిందరెడ్డి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో వైసిపి కార్యకర్తలతో వెళ్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి నిజాలు నెగ్గుతెలిసినందుకు నీకు ధన్యవాదాలు అంటూ ప్రత్యేక పూజలు మెట్టు గోవిందరెడ్డి చేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ అత్యున్నతమైన న్యాయస్థానం తిరుపతి లడ్డులో కల్తీ జరగలేదని చెప్పినా చంద్రబాబు, పవన్ బాబు లోకేష్ బాబులు జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని మెట్టు గోవిందరెడ్డి వాపోయారు. కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్ ఎందుకు చంద్రబాబు ప్రజల మనోభావాలను సైతం రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పాలనపై విసుగు వచ్చి రాబోయే రోజుల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగ్గిన బుద్ధి చెప్తారని మెట్టు గోవిందరెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నాయకులు అసత్య ప్రచారాలు మనకొన్ని సత్యమార్గంలో నడవాలని, వెంకటేశ్వర స్వామి వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశామని మెట్టు గోవింద్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు మానుకొని, చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మెట్టు గోవిందరెడ్డి హితావు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్స్, వార్డ్ కౌన్సిలర్లు ఇన్చార్జిలు నియోజకవర్గ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ సేవలో కూటమి నాయకులు

**కదిరి - సూర్య వాస్తవం :** వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల, ఒంటరి మహిళ ల లాంటి పేదలు ఒకటవ తేదీ వరకు పింఛన్ల కోసం ఎదురుచూపులు చూడకుండా ముందస్తుగా నెల ఆఖరున తెల్లవారి, వేకువజామున లబ్ధిదారుల ఇంటి వద్దకే కూటమి ప్రభుత్వం నాయకులు, రాష్ట్ర ప్రభుత్వస్వచ్ఛ భారత్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పింఛన్లను పంపిణీ చేస్తున్నందుకు సంతో షంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి పలువురు హర్షాతిరేఖాలతో స్వాగతిస్తున్నారని ప్రజాప్రతినిధులు కు లబ్ధిదారులు ఎంతగానో ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి చేరాలనదే ప్రభుత్వ ప్రధాన లక్షమని, పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 8వార్డు ఇంచార్జ్ ఎంఎన్, విశ్వనాథ్ టిఎన్,ఎస్ జిల్లా అధ్యక్షులు సల్మాన్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు భవాని, బాబు, జనసేన నాయకులు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పదవీ విరమణ సన్మానం



**కదిరి- సూర్య వాస్తవం :** కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తూ పదవీ విరమణ చేపట్టిన ప్రిన్సిపల్ రమాకు శనివారం కళాశాల ఉపాధ్యాయ, సిబ్బంది తదితరులు ఆమెకు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమ మాట్లాడుతూ 1989లో అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అసోసియేట్ లెక్చరర్ గా విధుల్లో చేరినప్పటి నుండి ఎన్నో వేల మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు తీర్చిదిద్దే అవకాశం నాకు దక్కిందని, వారి అభ్యున్నతికి కృషి చేసినందుకు గాను, రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు, తోటి అధ్యాపకులతో మన్ననలను పొందిన నాకు అహర్నిశలు కళాశాల నుండి అధ్యాపకుల, విద్యార్థిని విద్యార్థుల సహాయ సహకారాలను ఎన్నటికీ మర్చిపోనని వారితో కళాశాల అభివృద్ధి గాను దోహదపడిన అందరికీ కృతజ్ఞతాభినందనలు తెలుపుకుంటున్నాను అని ప్రశంసించారు, అనంతరం పదవీ విరమణ గావిస్తూ పాలిటెక్నిక్ అధ్యాపక, ప్రధాన అధ్యాపకులుగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకుల బృందం, ఇంజనీరింగ్ విభాగ అధిపతి కళాశాల సిబ్బంది, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకట రమణని బ్రహ్మారథోత్సవం



**పులివెందుల- సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆదివారం స్వామివారి బ్రహ్మ రథోత్సవం కార్యక్రమాన్ని నిర్మిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 25వ తేదీ ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 4వ తేదీ ముగినున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం స్వామివారి బ్రహ్మ ప్రభుత్వానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వారు తెలిపారు . ఈ బ్రహ్మ రథోత్సవ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ ప్రజలు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## ఆధార్ సంబంధిత సేవలను వినియోగించుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ మునికుమార్**



**పులివెందుల- సూర్య వాస్తవం:** పులివెందుల పురపాలక సంఘ పరిధిలో నిర్దేశించిన విద్యాసంస్థల యందు నిర్వహించు ఆధార్ సంబంధిత సేవలను విద్యార్థులు వినియోగించుకొనవలనని పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ పేర్కొన్నారు. భారతదేశంలో ఆధార్ ఒక విశిష్ట గుర్తింపు కార్డుగా ఉన్న నేపథ్యంలో ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని అయినప్పటికీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆధార్ కార్డుల బయోమెట్రిక్ అప్డేషన్, డాక్యుమెంట్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున వాటి పరిష్కారం కొరకు నిర్వహించు ఆధార్ స్పెషల్ క్యాంప్స్‌ను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని వాటిలో భాగంగా ఫిబ్రవరి 2, 3 వ తేదీలలో శ్రీ బాలాజీ జూనియర్ కాలేజ్‌లో 4, 5, 6 తేదీలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజ్ ప్రశాంత్ నగర్‌లో ఆధార్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో వీటిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.

## పోలీసు అధికారుల సంఘం డైరీ-2026 ఆవిష్కరణ

**- కార్యక్రమంలో కమాండంట్ ప్రభు కుమార్, 14 వ బేటాలియన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా జంతాలూరు గ్రామంలోని స్థానిక 14వ పటాలం కార్యాల యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపొందించిన పోలీసు డైరీ - 2026ను కమాండంట్ ప్రభు కుమార్, ఏపీ పోలీస్ ఆఫీసర్ సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్, 14వ బేటాలియన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య, అధికారులు కలిసి ఆవిష్కరించారు. ఈ డైరీలో పోలీసులకు అవసరమైన కీలక సమాచారం సేకరించబడిందని, విధుల్లో ఉన్న సిబ్బందికి ఇది ఎంతో ఉపయోగకరమని కామెండెంట్ ప్రభుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, జిల్లా పోలీసు అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉద్యోగులు
# పనిచేసిన కాలానికి తీపి గుర్తులు

- టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు పదవి విరమణ చేసినవారి సేవలు గుర్తుండే విధంగా ఫోటోలతో కూడిన ఫైల్ ఉండాలి
- యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పుత్త పద్మ



**కడప–సూర్య వాస్తవం:** సంవత్సరాలు కాలం పాటు ఉద్యోగం చేస్తూ సేవలందించిన ఉద్యోగులు పదవీ విరమణ చేసిన కాలానికి తీపి గుర్తులుగా మిగిలి పోతాయని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్టర్ పుత్త పద్మ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో అబ్దుల్ కలాం సెంట్రల్ గ్రంథాలయంలో ఆఫీస్ సబార్డినేట్. ఎన్ గోపాలకృష్ణ శనివారం పదవీ విరమణ చేయడంతో గ్రంథాలయం అసిస్టెంట్ గ్రేడ్ 1. బి ప్రసాద్ రావు. గ్రంథాలయం అసిస్టెంట్ గ్రేడ్1 ఆర్ విజయ్ కుమార్. ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి రిజిస్టర్. పి పద్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పదవి విరమణ చేసిన గోపాలకృష్ణకు శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ చేయడం తప్పని పరిస్థితి అయినా కూడా చేసిన సేవలను గుర్తుపెట్టుకుంటూ ఉంటారని కొని యాడారు. విశ్వవిద్యాలయంలో టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు పదవి విరమణ చేసిన వారి సేవలు గుర్తుండే విధంగా ప్రతి డిపార్ట్మెంట్లో ఫోటోలతో కూడిన ఫైల్ ఏర్పాటు చేసే విధంగా చూస్తామని తెలిపారు. గ్రంథాలయాన్ని చక్కగా నిర్వర్తిస్తు న్నందుకు గ్రంథాలయ సిబ్బందిని అభినందించారు. లైబ్రరీ అసిస్టెంట్లు. బి ప్రసాద్ రావు. ఆర్ విజయ్ కుమార్ మాట్లా డుతూ గ్రంథాలయంలో ప్రతి పుస్తకాన్ని భద్రపరచడంలో చక్కగా నిర్వర్తిస్తూ వచ్చారని వారు కొనియాడారు. ఆప్కా స్ యూనియన్ నాయకులు. కొండారెడ్డి. అనిప్ మాట్లాడుతూ... ఎక్కడ పనిచేసిన అక్కడ మంచి సేవలు అందిస్తూ మా సహసర ఉద్యోగి గోపాలకృష్ణ పదవీ విరమణ చేయడం తమకు బాధిస్తుందని మదనపడ్డారు. గోపాలకృష్ణను సన్మానం చేసిన వారిలో రిజిస్టర్ పద్మ.లైబ్రరీ అసిస్టెంట్లు. బి ప్రసాద్ రావు. ఆర్ విజయ్ కుమార్. ప్రిన్సిపల్ కార్యాలయం సూపర్నెంట్. శ్రీనివాస ప్రసాద్. జూనియర్ అసిస్టెంట్. శివరాం ప్రసాద్. లైబ్రరీ జూనియర్ అసిస్టెంట్లు. ఆంజనేయులు. గోవింద నాయక్. శివకుమారి. పవన్ కుమారి. రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది. వీరయ్య. వెంకటసుబ్బయ్య పలువురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు. కొండా రెడ్డి.అనిప్ గ్రంథాలయ సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం

- ఉగాది నాటికి 500 పక్కా గృహాలను సిద్ధం చేయండి
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం– సూర్య వాస్తవం :** నిర్మాణ దశలో ఉన్న పక్కా గృహాలను ఉగాదిలోపు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. ఉగాది పండుగ రోజు భారీ ఎత్తున గృహప్రవేశాలు చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా సిద్ధం కావాలన్నారు. రాయదుర్గం ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం ఆయన గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ సమక్షంలో నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, గృహనిర్మాణ, సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే పక్కా గృహాల నిర్మాణంపై దిశా నిర్దేశం చేశారు. రాయదుర్గం పట్టణంలో గత ప్రభుత్వం లో మంజూరైన 997 పక్క ఇళ్లలో 650 ఇంకా పునాది దశలోనే ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ఉగాది రోజు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో భారీ ఎత్తున పేదల ఇళ్లకు గృహప్రవేశాలు చేయాలన్నది ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉగాది నాటికి కనీసం 500 ఇళ్లను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఇప్పటి వరకు మంజూరైన ఇళ్ల నిర్మాణ దశలను ఆయన సమీక్షించారు. లబ్ధిదారుల వారీగా



ఆలస్యానికి గల కారణాలను ఓసారి విశ్లేషించు కోవాలన్నారు. పునాది దశలో ఉన్నవి, లెంటల్, రూఫ్ దశలో ఉన్నవాటిని గుర్తించి నిర్దిష్ట ప్రణాళిక ద్వారా వాటిని పూర్తి చేయాలన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు కొన్ని గ్రామాలను విభజించుకుని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. నిర్మాణ దశలో ఎదురవుతున్న లోటుపాట్లను అక్కడికక్కడే సరిదిద్ది నత్తనడకన సాగుతున్న ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. రాయదుర్గం పట్టణంలో మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, సచివాలయ సిబ్బంది వీఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ పెడుతూ సకాలంలో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ డిఈ, ఏ ఈ లు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు

- వివరాలు వెల్లడించిన సిఐ టి.నరసింహులు




**వేంపల్లె – సూర్య వాస్తవం:** దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో పట్టణ శివారులోని ఎన్టీఆర్ కూడలి వద్ద నిందితుడు చిక్కోహరి (39)ని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం పులివెందుల కోర్టు ద్వారా రిమాండ్ కు తరలించారు. నిందితుడు చిక్కోహరి స్థానిక రాజారెడ్డి నగర్ కి చెందినవారని, వృత్తి రీత్యా డ్రైవర్ పనిచేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే గత రెండు రోజుల క్రితం మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో మల్లికార్జున ఇంటి తాళాలను పగలగొట్టి నిందితుడు చిక్కోహరి ఇంట్లో ప్రవేశించి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగలించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి ఓ బంగారు చైను, రెండు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో కూడా వేముల పోలీసు స్టేషన్ పరిధిలోని చాగలేరు గ్రామానికి సమీపంలో ఉన్న వినాయకుడి గుడిలో దొంగతనం చేసిన కేసులో ముద్దాయిగా ఉన్నట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రంగరావు, తిరుపాల్ నాయక్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుపై దూషణలకు టీడీపీ నాయకుల నిరసన

- అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**నాయుడుపేట– సూర్య వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పరుష పదజాలంతో దూషించిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు తీరుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో టీడీపీ నాయకులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్ సెంటర్‌లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ నాయకులు పసల గంగా ప్రసాద్, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మైలారి రాజశేఖర్, జివిఆర్ నాయుడు, గాలి రమేష్ నాయుడు, మల్లికార్జున రెడ్డి, వేలూరు హరి రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ, ప్రజల తీర్పుతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడుపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం వైసీపీ నాయకుల దిగజారిన రాజకీయ సంస్కృతికి నిదర్శనమన్నారు. వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని టీడీపీ నాయకులు హెచ్చరించారు.

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి పాటించాలి

- ఎస్ఐ తిరుపాల్ నాయక్
- ప్రమాదాల నివారణకు అవగాహన



**వేంపల్లె – సూర్య వాస్తవం:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి పాటించాలని వేంపల్లె ఎస్ఐ తిరుపాల్ నాయక్ అన్నారు. శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో రోడ్డు బధ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రయాణాల్లో బధ్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలకు గురికాకుండా ఉండవచ్చని తెలిపారు. అలాగే వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని, సంబంధిత వాహన రికార్డు, లైసెన్స్ కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. నియమాలు పాటించకుంటే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి ఆలయంలో హుండీ చోరీ



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** మండలంలోని కోనంపేట గ్రామంలో చౌడేశ్వరి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి సమయంలో ఆలయంలో నుంచి హుండీ బయటకు తీసుకువచ్చి పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను తీసుకెళ్లి హుండీని ఊరు బయట పడేసి వెళ్లిపోయారని స్థానికులు తెలిపారు.రెండు నెలల క్రితం చౌడేశ్వరి ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అయితే ఈ హుండీలో 30 నుంచి 50 వేల రూపాయలు డబ్బులు ఉండవచ్చునని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా కొద్దిగా వెండి కూడా అపహరించుకుపోయినట్లు ఆలయ ధర్మకర్తలు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మేరకు లకిరెడ్డిపల్లి ఎస్ఐ శోభ, సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఏది ఏమైనా దండగలను పట్టుకుంటామని ఎస్ఐ శోభ తెలిపారు.



## అంబటి రాంబాబు నువ్వు మనిషివేనా

- నీ వ్యాఖ్యలు చూస్తే నీ కుటుంబ సభ్యులు కూడా సిగ్గుపడుతారు
- అంబటి వ్యాఖ్యలపై వేంపల్లి మండల అధ్యక్షుడు సింగా రెడ్డి రామ ముని రెడ్డి ఆగ్రహం
- క్షమాపణ చెప్పకపోతే తెలుగుదేశం కార్యకర్తలు ఊరుకోరన్న మునిరెడ్డి

**వేంపల్లె – సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి చంద్రబాబుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబుని ఎవరూ ఒక మనిషిలా చూడటం లేదని వేంపల్లి మండల అధ్యక్షుడు రామ ముని రెడ్డి ఆగ్రహం వ్యక్యం చేశారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సభ్యత, సంస్కారం అన్నవి ఏ కోశానా రాంబాబుకు లేనట్టు కనిపిస్తున్నా యన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించార న్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబ సభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని.. లేదంటే రాష్ట్రంలో తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని రామ ముని రెడ్డి సూచించారు. ఈ కార్య క్రమంలో వేంపల్లి పట్టణ అధ్యక్షులు నామా వేమ కుమార్, మండల ఉపాధ్యక్షుడు వీర భద్ర ,మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు తెలంగాణ వలి, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, బీసీ నాయకులు రమేష్ , శ్రీనివాసులు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరి రామసుబ్బారెడ్డికి పదవీ విరమణ సన్మానం



**చెన్నూరు – సూర్య వాస్తవం :** దీర్ఘకాలికంగా 19 సంవత్సరాల పాటు గ్రామ కార్య దర్శి రామసుబ్బారెడ్డి పదోన్నతిలో భాగంగా పెండ్లిమర్రి మండలమునకు డిప్యూటీ ఎంపీడీవోగా పెండ్లిమర్రిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. మృదుభాషి, సమస్యలను ఓర్పుగా నేర్పుగా, ఎవరిని నొప్పించకుండా, తన అనుభవ నైపుణ్యంతో ఎదుర్కొనే ధైర్యశాలి భువనగిరి రామసుబ్బారెడ్డికి శనివారం పెండ్లిమర్రి ఎంపీడీవో ఆఫీసులో, చెన్నూరు, పెండ్లిమర్రి మండలాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ రాజ్యలక్ష్మి, ఈడిఓ మైథిలి, జడ్పీ వైస్ ఛైర్మన్, చెన్నూరు మండల ఎంపీడీవో కిరణ్ మోహన్‌రావు, పెండ్లిమర్రి మండల ఎంపీడీవో, పెండ్లిమర్రి మండల ఎంపీపీ గంగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, చెన్నూరు మండలం ఎంపీపీ సురేష్ బాబు, అన్వర్, మండల కో–ఆప్షన్ వారిస్, రబ్, చెన్నూరు మండల సర్పంచులు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు, తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# మానవ వనరుల అభివృద్ధే ధ్యేయం

- గ్రామీణ విద్యకు బలమైన పునాది : నెలవల విజయం
- జంగాలపల్లిలో ప్రాథమిక పాఠశాల అదనపు భవనం ప్రారంభం
- రూ.12.5 లక్షల ఎస్సాఏ నిధులతో ఆధునిక వసతుల కల్పన





**పెళ్లకూరు – సూర్య వాస్తవం :** రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంచే దిశగా మరో కీలక ముందడుగు పడింది. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని పాలచూరు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో సర్వ శిక్షా అభియాన్ ( ఎస్ఎస్ఏ) నిధులు రూ.12.5 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల అదనపు భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు "విద్యే సమాజాభివృద్ధికి మూలాధారం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా మౌలిక వసతులు మరింత మెరుగుపరుస్తాం" అని విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. కొత్తగా ప్రారంభించిన అదనపు భవనం ద్వారా విద్యార్థులకు విస్తృత తరగతి గదులు, సౌకర్యవంతమైన వాతావరణం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీని వల్ల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతుల నిర్వహణ సులభమవడంతో పాటు బోధన నాణ్యత కూడా మెరుగవుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొని ప్రభుత్వ చర్యను స్వాగతించారు. గ్రామీణ విద్యాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని గ్రామస్తులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

- సీఐ వెంకటరమణ - రోడ్డు భద్రతపై బైక్ ర్యాలీ



**కనేకల్ – సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం కనేకల్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీని రాయదుర్గం సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో మెకానిక్ యూనియన్ సభ్యులు, స్థానికులు కలిసి నిర్వహించారు.ర్యాలీ కనేకల్ పోలీస్ స్టేషన్ నుంచి చిన్నపరెడ్డి సర్కిల్ వరకు కొనసాగింది. ర్యాలీ సమయంలో పాల్గొన్నవారు రోడ్డు భద్రత పై అవగాహన కలిగించే నినాదాలు చేశారు. సీఐ వెంకటరమణ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందిగా కోరారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదాలను పెంచే సమాధానంగా, వాహనదారుడికే కాకుండా కుటుంబానికి కూడా తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆయన ప్రత్యేకంగా చెప్పారు, వాహనమని నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న ప్రయాణికుడు కూడా హెల్మెట్ ధరించాలి.అలాగే, రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణతో వాహనాలు నడపాలని సీఐ సూచించారు. ర్యాలీ సందర్భంగా పాల్గొన్న వారితో రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం కూడా తీసుకున్నారు.కనేకల్ పోలీస్ సిబ్బంది, మెకానిక్ యూనియన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నిర్వాహకులు తెలిపారు, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొం దించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

# హెచ్ఎల్సి శాఖలో ఆదర్శ సేవకుడిగా కే.రాజు



**కనేకల్ – సూర్య వాస్తవం :** కనేకల్ మండలంలోని హెచ్.ఎస్.సి సబ్ డివిజన్ పరిధిలోని హెచ్ఎల్సి జలవనుల శాఖలో లస్కర్‌గా దీర్ఘకాలంగా విధులు నిర్వ హించిన కే రాజు పదవీ విరమణ సందర్భంగా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కే రాజుతో పాటు ఆయన సతీమణిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనేక సంవ త్సరాలుగా హెచ్.ఎల్.సి శాఖలో లస్కర్‌గా సేవలందించిన కే.రాజు తన విధుల పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్య తాయుత సేవలతో అధికారుల ప్రశంసలు పొందారని అధికారులు తెలిపారు.శాఖ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కే రాజు విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అంకితభావంతో పనిచేశారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "లస్కర్ కే రాజు హెచ్.ఎల్.సి సేవలకు ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవలు శాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు.కే రాజు తనకు అందించిన సన్మానానికి శాఖ అధికారులు, సహోద్యోగులు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు భేటీ



**కుప్పం – సూర్య వాస్తవం :** కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో పరిశ్రమల అభివృద్ధిపై పారిశ్రామిక వేత్తలతో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశ మయ్యారు. కుప్పంలో కొత్త పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు, నిర్మాణ దశలో ఉన్న పరిశ్రమల పురోగతి పై పారిశ్రామిక వేత్తల నుంచి సిఎం తెలుసుకున్నారు. కుప్పంలో 21 పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని, రూ. 7,684 కోట్ల పెట్టుబడులతో 35, 545 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా 44,584 మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమ లకు అనుకూలమైన ఎకోసిస్టంను తయారు చేశామని సిఎం తెలిపారు.ఆటోపైలట్ గా అభివృద్ధి జరగాలన్నదే తన ఆకాంక్ష అని అన్నారు. తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలు కుప్పం ప్రాంతానికి అతి దగ్గరగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని పారిశ్రామిక వేత్తలకు స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి నీటి సరఫరా జరిగేలా హంద్రీనీవా కాలువలు ఉన్నాయని ప్రతీ ఇంటిపైనా, ప్రతీ పొలంలోనూ సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. రాష్ట్రంలో సౌర, పవన్ విద్యుత్, పంప్డ్ స్టోరేజ్ లాంటి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున చేపట్టామని తెలిపారు. దేశంలోనే మొదటి సారి గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి చర్యలు చేపట్టామని చెప్పారు. అతి తక్కువ వ్యయంతోనే విద్యుత్ ఉత్పాదన చేసేలా కార్యాచరణ చేస్తున్నామన్నారు. డ్రోన్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీలతో పాటు మెడ్ టెక్ పార్కులో వైద్య పరికరాలను తయారు చేస్తున్నామని తెలిపారు.విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని చెప్పారు. రిలయన్స్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని అన్నారు. అమెరికా లో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయబోతున్నా మని వెల్లడించారు. త్వరలోనే క్వాంటం కంప్యూటర్ అమరావతి నుంచి పనిచేయటం ప్రారంభిస్తుందని సిఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా త్వరలోనే తయారు చేయాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. కుప్పంలో మంచి రోడ్ నెట్వర్క్ ఉంది. కృష్ణగిరి పలమనేరు, చెన్నై బెంగుళూరు హైవేలు ఉన్నాయి. కొత్తగా బెంగుళూరు నుంచి చెన్నై కేజీఎఫ్ మీదుగా మరో రహదారి వస్తుందని చంద్రబాబు తెలిపారు. రైలు కనెక్టివిటి కూడా బెంగుళూరు నుంచి కుప్పానికి ఉందని చిత్తూరు-కుప్పం మధ్య కొత్త రైలు లైన్ మార్గం కూడా వేసేలా ఆలోచన లు చేస్తున్నామని చెప్పారు.

కృష్ణపట్నం- రామాయపట్నం పోర్టులను లింకు చేస్తాం. త్వరలోనే కుప్పంలో ఎయిర్ పోర్టును కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పెట్టుబడులకు బెస్ట్ డెస్టినేషన్‌గా కుప్పం మారుతుందని అన్నారు. నిర్దేశిత గడువులోగా పారిశ్రామిక వేత్తలు తమ పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నానని తెలిపారు.

# నాయుడుపేట పట్టణ టీడీపీ పగ్గాలు షేక్ రఫీ చేతికి

- రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటన
- మున్సిపల్ వైస్ చైర్మన్‌కు కీలక రాజకీయ బాధ్యత
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతాం
- పార్టీ-ప్రజల మధ్య వారధిగా పనిచేస్తానని వెల్లడి



**నాయుడుపేట– సూర్య వాస్తవం, జనవరి 31:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పట్టణ పార్టీ అధ్యక్షుడిగా షేక్ రఫీని నియమిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పటిష్టత, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలనే ఉద్దేశంతో ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా షేక్ రఫీ విలేకరులతో మాట్లాడుతూ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ సహకారంతో తనకు ఈ అవకాశం లభించిందని తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీ విశ్వసనీయతను మరింత పెంచుతామని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పట్టణ స్థాయిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేస్తామని అన్నారు. షేక్ రఫీ నియామకంతో నాయుడుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయ పడుతు న్నాయి. ఈ సందర్భంగా కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు శు భాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# భూ పంపిణీలో పేదలకు మిగులు భూములు పంచాలి





**దక్కిలి– సూర్య వాస్తవం :** (ముజీబ్ రిపోర్టర్) పేద ప్రజలకు భూ పంపిణీ వాటిపై హక్కులతోనే వారి జీవితాలలో మార్పులు వస్తాయని భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) బహుజన సమజ్ పార్టీ (బి యస్ పి ) నాయకులు మాట్లాడారు. మనిషి మనుగు డకు భూమితో సంబంధం విడదీయలేనిది. ప్రధానంగా పేదరికనికి ఆర్థిక అసమానతలతో పాటు ప్రజలకు తమ జీవనాధారం కోసం వ్యవసాయ భూమి లేకుండా ఉండటం కూడా ఒక కారణం. ప్రజలకు కూడు గుడ్డ నీడ నినాదంతో స్వాతంత్రం అనంతరం వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాల ఫలితంగానే 1967లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దామోదర్ సంజీవయ్య ముఖ్యమంత్రిగా, ప్రధాని ఇందిరాగాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సుమారు ఆరు లక్షల ఎకరాలను సిజేఎఫ్ఎస్ పథకం ద్వారా భూములను పేదలకు పంచడం జరిగింది. దానితో దళిత గిరిజన పేదలకు భూములు అందాయి.అనంతరం 2004 నుండి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి వరకు ఏడ విడుదలగా భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ భూ పంపిణీలో కూడా ప్రజలకు మిగులు భూములను ఎక్కడ పంచలేదు వారు సాగు చేసుకుంటున్నా అరకొరకగా భూములకు స్థానిక ప్రజా ప్రతినిధులు అసెంబ్లీ కమిటీ ఆమోదంతో భూములను పంచారు. దీనితో పేదలకు న్యాయం జరగలేదన్నది వాస్తవం. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 2018లో సి జి ఎఫ్ ఎస్ రద్దుచేసి వాటి స్థానంలో అసైన్మెంట్ పట్టాలను ఇవ్వడం జరిగింది. అదే క్రమంలో ఎస్సీ ఎస్టీల పేదలకు భూమి కొనుగోలు పథకం కూడా ఉండే పరిస్థితి. అనంతరం వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి భూమి కొనుగోలు పథకాన్ని రద్దు చేయడమే గాక భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టలేదు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఆందోళన ఉద్యమాల పోరాటాల ఫలితంగానే సి జె ఎఫ్ ఎస్ భూములు పంపిణీ, భూ పంపిణీ, అటవీహక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం అమలు కావడానికి వారే కారణమని అందరికీ తెలిసిందే అదే విషయాన్ని సాక్షాత్ తెలంగాణ రాష్ట్రం జనవరి 18 ఖమ్మంలో జరిగిన సిపిఐ మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా మాట్లాడారు. ప్రస్తుతం మరల ఆంధ్రప్రదేశ్లో భూ పంపిణీకి కసరత్తు జరుగుతున్న పరిస్థితులో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు మాత్రమే భూ పంపిణీకి అర్హులు అనడం భూ పంపిణీకి అర్థం లేదని చెప్పాలి. ఎందుకంటే ప్రజలు ప్రభుత్వ భూములలో ఇళ్లను నిర్మించుకుంటే క్రమబద్దీకరణ పేరుతో రిజిస్ట్రేషన్ కు అవకాశం ఇస్తున్నారు, ఇదే పరిస్థితి భూమి లేని వారు

అరకొరకగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటుంటే వారికి మాత్రమే అసైన్మెంట్,దరఖాస్తు పట్టాలును రాజకీయ కోణంలో ఇస్తున్నారు అన్నది నగ్నసత్యం. అయితే ఈ విషయంపై సిపిఐ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి పెంచల కుమార్, బి యస్ స్పీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి జోరేపల్లి వెంకటేశ్వర్లు ఇరువురు మాట్లాడుతూ భూ పంపిణీ అంటే ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములను ప్రజలకు పంచాలి దానిని భూ పంపిణీ అంటారు, సాగు భూములకు పట్టాలు ఇవ్వడం అంటే అది క్రమబద్దీకరణ అర్థం గా ఉంటుంది. నిజంగా పేదలు భూములు సాగు చేసుకోవాలంటే ఒక యుద్ధంలో గెలవాల్సిన పరిస్థితి ఉంది. డబ్బున్న వారు, రాజకీయ అంగబలం ఉన్నవారు నిరంతరం ప్రభుత్వ భూములను ఆక్రమించు తూనే ఉన్నారు. అదే పేదవారు తమ జీవనాధారం కోసం ఒక గుంటడు భూమిని సాగు చేద్దామని చెట్టు పుట్టుకొట్టుకునే క్రమంలోనే వారికి సవాలక్ష ఆంక్షలు, కేసులు తో స్థానిక రెవెన్యూ అధికారులు, అటవీ అధికారులు ఇబ్బంది పెట్టే పరిస్థితి. మరల అదే అధికారులు ప్రభుత్వాలు పేదలు సాగు భూములకు పట్టాలిస్తామనడం హాస్యాస్పదంగా ఉంది. ఎందుకంటే అమ్మ పెట్టదు అడుక్కుతినొద్దు అన్న చందంగా పాలకులు ద్వందనీతిగా ఉందన్నారు. దీనితో భూ పంపిణీ తో పెద్దగా ఒరిగిందేమీ లేదని వారు మాట్లాడారు. సాగు భూములకి పట్టాలన్నప్పుడు నిజమైన పేదలు భూములను ఆక్రమించుకుని సాగు చేసు కుంటుంటే ప్రభుత్వాలు అడ్డుతగలకూడదు కానీ అలాంటి పరిస్థితి ఎక్కడ కనిపించిన పరిస్థితి. గ్రామాలలో పేదలు ఎవరో దయాదక్షిణమీద ఆధారపడి యంత్రాలు పెట్టే స్తోమత లేకుండా శ్రమించి కొంచెం భూమిని సాగు చేసుకుంటే తప్ప పేద ప్రజలు భూములలోకి వెళ్లలేని పరిస్థితి ఉంది.

అలాంటప్పుడు భూ పంపిణీతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని భూ పంపిణీ అంటే పేదలకు సాగు భూమితో పాటు మిగులు భూములు పంచాలని దానిని భూ పంపిణీ అనడం సమంజమన్నారు.

# బుల్లితెర తారలు దిగివచ్చిన వేళ

**- డిస్కవర్ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం**




**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం:** రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుల్లితెర నటులతో కలిసి రోడ్డు భద్రతపై ఈరోజు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచనలతో స్థానిక క్లాక్ టవర్ సెంటర్ వద్ద బుల్లితెర నటులు సుస్మిత, ప్రభాకర్ , పవన్ సాయి, అనిల్, శ్రీరాం, తదితరులు రోడ్డు భద్రత పాటింపు నిబంధనలు కల్గిన ప్లకార్డులనూ చేతుల్లో పట్టుకుని ప్రదర్శనగా నడుచుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బుల్లితెర నటులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని వారు హెచ్చరించారు. అలాగే... అతి వేగంగా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా యని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంకన్ డ్రైవింగ్) వల్ల కేవలం వాహనదారులే కాకుండా అమాయ కుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పోతున్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రజలంతా డ్రంకన్ డ్రైవింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐపిఎస్ అధికారి శ్రీ అశ్విని మణిదీప్ గారు మాట్లాడుతూ... రోడ్డు భద్రత అనేది చట్టాల భయంతో పాటించాల్సిన అంశం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి నైతిక బాధ్యతని తెలిపారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. బుల్లితెర నటుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈకార్యక్రమంలో సిఐలు వెంకటేష్ నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్, జగదీష్, డిస్కవర్ అనంతపురం అనిల్, పలువురు ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి





**- రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి**

**- లక్ష్మీ నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**రాయదుర్గం– సూర్య వాస్తవం :** రాయదుర్గం పట్టణం, మల్లాపురం గ్రామ సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వరుణ దేవుడు కరుణించి ప్రతి రైతు వేసిన పంటలను రైతులకు అందెందుకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించినట్లు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకులు ఘన సన్మానం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట జడ్పిటిసి మహేష్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, డిష్ గోవిందు, వన్నూరప్ప షబ్బీర్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బివి నాయుడు డాక్టర్ మల్లికార్జున జగపతి కృష్ణ వాల్మీకి పవన్ కసందుల కుమార్ చదం ఎంపిటిసి తిప్పేస్వామి విజయ్ రెడ్డి మల్లాపురం శివారెడ్డి మల్లాపురం సత్తిరెడ్డి బిజెపి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి






**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి మండలం తొండపాడు గ్రామంలో భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా వెలుగొందుతున్న బోలికొండ రంగనాథ స్వామి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అ య్యాయి. అనంతపురం జిల్లా గుత్తి మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో వెలిసిన బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఏటా మాఘ శుద్ధ సప్తమి నుంచి పౌర్ణమి వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఫిబ్రవరి 01వ తేదీ తెల్లవారుజామున కళ్యా ణోత్సవం ఉంటుందని, అదే రోజు సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు స్వామి వారి బ్రహ్మరథోత్సవం వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో శోభ రాణి తెలిపారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించి ఎందుకు రాయలసీమ జిల్లాల నుంచి నే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారన్నారు. ఉత్సవ విగ్రహాలను వ్రతంపై ఉంచి జమ్మిచెట్టు వరకు ఊరేగిస్తారు రతాన్ని లాగితే పాపం మూర్తి కలుగుతుందని కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం ఈ ఉత్సవాలకు లక్షకు పైగా భక్తులు హాజరవుతారన్నారు. శతాబ్దాల చరిత్ర గుత్తి మండలంలోని తొండ పాడు బొలికొండ రంగనాథ స్వామి ఆలయానికి శతాబ్దాల చరిత్ర ఉంది. రాయల కాలంలో ఆలయాన్ని ని ర్మించారు. ఆనాటి కట్టడం నేటికి చె క్కుచెదరలేదు. 300 అడుగుల ఎత్తులోని కొండ అగ్రభాగాన గుహలో స్వామి వారు స్వయం ఉద్భవ శిలగా అవతరించారు. గ్రామంలో 63వ జా తీయ రహదారి పక్కన కొండా ఎదురుగా స్వామివారి మూలవిరాటును కొలువు తీర్చడంతో ఈ కొండను బొలికొండగా పిలుస్తారు. అందుకే బొలి కొండ రంగనాథ స్వామిగా ప్రసిద్ధికె క్కారు. కొండపైకి భక్తులు వెళ్ళిందుకు ఇబ్బందులు పడుతుండడంతో మూ లవిరాట్ కు ప్రతిరూపంగా స్వామి వారి విగ్రహాన్ని కొండ దిగువన ఆల యంలో ప్రతిష్టించారు.

1969 నుంచి దేవా దాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికీ కొండపైన ఉన్న స్వయంభు శిలకు ప్రతి శనివారం పూజలు చేస్తారు. ఆకా శదీపం వెలిగిస్తారు. బ్రహ్మోత్సవాల లో భాగంగా పౌర్ణమి రోజున ఉద యం నుంచి భక్తులు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు,ఆటోలను గుడి చుట్టూ తిప్పుతుంటారు. వారం రోజులపాటు ఉత్సవాలు. బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు వారం రోజులపాటు నిర్వ హించను న్నారు. ఇందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శోభరాణి తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పో లీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ రామారావు ఎస్సై సురేష్, అమీర్ ఖాన్ పోలీస్ సిబ్బందితో కలిసి మీడియా సమా వేశంలో తెలిపారు.

అలాగే రథోత్స వానికి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం, ఇన్‌ఛార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, భక్తులకు ఎక్కడ ఇబ్బందులుకి తావు లేకుండా నీటి వసతి పలు ఏర్పాట్లు పూర్తి చేశామని భక్తులు ఈ కార్యక్రమానికి భక్తు లు తరలి వచ్చి స్వామివారి పాత్రకి కృపులు కావాలని టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీ రంగయ్య, టీడీపీ నాయకులు మద్దిలేటి తెలిపారు.

# శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న మఠాధిపతి శ్రీ వెంకటాద్రి స్వామి

**- ఆలయ సిబ్బంది పనితీరును పరిశీలన**

**రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేసిన మఠాధిపతి**




**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అనుసంధాన మైన శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం 8వ తరం మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటాద్రి స్వాములవారు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం పోలేరమ్మ గుడి వద్ద ఉన్న సీసీ కెమెరాలను, హుండీలను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అలాగే మంచి నీటి సౌకర్యాన్ని, వసతి గదులను, పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకునీ టికెట్ల రసీదులను శ్రీ అమ్మవారికి వచ్చే కానుకలను మేనేజర్ కార్యాలయానికి పంపాలని ఆయన సూచించారు. విద్యుత్తు దీపాలు సరిగా వెలుగు తున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. అందరూ భక్తులను ప్రేమతో పలకరించి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని స్వాములవారు సిబ్బందికి సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

**- ఎస్ఐ నాగమదుకు జిల్లా స్థాయి అవార్డు**



**కనేకల్ – సూర్య వాస్తవం:** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కనేకల్ మండలంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంలో విశేష కృషి చేసిన కనేకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగమదు ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి అవార్డుతో సత్కరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రజా కూడళ్లలో హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, మద్యం సేవించి వాహనం నడపరాదనే అంశాలపై ఎస్ఐ నాగమదు నేతృత్వంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగిందని, ప్రమాదాల తగ్గింపులో ఈ ప్రయత్నాలు కీలకంగా నిలిచాయని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగమదు కు అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. రోడ్డు భద్రతపై ప్రజలను నిరంతరం చైతన్యవంతులుగా మార్చడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# చిట్టూరి శ్రీనివాసరాజుకు ఘన వీడ్కోలు

**డోన్ – సూర్య వాస్తవం:** చిట్టూరి శ్రీనివాసరాజుకు ఘనంగా వీడ్కోలు పలికారు తోటి సహచరులు. సంవత్సరాల కాలం పాటు ఉద్యోగం చేస్తూ సేవలందించిన ఉద్యోగులు పదవీ విరమణ చేసిన కాలానికి తీపి గుర్తులుగా మిగిలిపోతాయని కర్నూలు జిల్లా కోడుమూరు మండలం ఎంజిఎంజిఆర్ఎస్ పనిచేస్తున్న చిట్టూరి శ్రీనివాసరాజు నిరంతర శ్రమయే ఆయుధంగా, నిబద్ధత, క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారనిన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరారు. 31 వతేదీన పదవీ విరమణ చేయుచున్న, సి.శ్రీనివాస రాజు టెక్నికల్ అసిస్టెంట్లు అందరూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.







# సూపర్ సిక్స్‌తో ప్రజల జీవితాలలో వెలుగులు

**- టీడీపీ నాయకురాలు పనబాక లక్ష్మి**

**దక్కిలి– సూర్య వాస్తవం :** మండలంలో మోపూరు, మోపూరు వెల్లంపల్లిలో పేదలకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సభలో పనబాక లక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ తో ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంతోషంగా ఉన్నారని, పెన్షన్ పంపిణీలతో ప్రతినెల గ్రామ పట్టణాల్లో పండగ వాతావరణం నెలకొంది అన్నారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అన్ని పథకాలు అందిస్తున్నారని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందు ఉంటుంది అన్నారు. తిరుమల లడ్డు నెయ్యి కల్తీపై అంత ఏడుకొండలస్వామి చూసుకుంటాడని తిరుమలలో ఇప్పుడు అన్ని ఏర్పాట్లు బాగున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, మోపూరు సొసైటీ అధ్యక్షులు పులి జనార్దన్ రెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, లింగసముద్రం సొసైటీ అధ్యక్షులు రంగినేని రాజా, వెంకటగిరి టిడిపి నాయకులు మురుగ(పురుషోత్తం నాయుడు) స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేవుడు వెల్లంపల్లిలో జరిగిన పింఛన్ పంపిణీలో మాజీ జెడ్పిటిసి మాధవయ్యపాలెం సొసైటీ అధ్యక్షులు ఏలేశ్వరం రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వెలుగునిచ్చిన మోసెస్‌కి ఘన సన్మానం




**కనేకల్ – సూర్య వాస్తవం :** ఉపాధ్యాయ వృత్తికి ప్రతిష్ఠ తెచ్చిన మోసెస్ పదవీ విరమణ సన్మాన సభ శనివారం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమం కనేకల్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. మోసెస్ సుమారు 35 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు అంకితభావంతో బోధన చేసి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందారు. సభలో విశ్రాంత ఉపాధ్యాయులు శేష రెడ్డి అధ్యక్షత వహించారు. ఖజానా ఉద్యోగుల సంఘ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తూ, మోసెస్ సేవలను ఘనంగా కొనియాడారు. ఆయన ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి, వృత్తికి వెలుగునిచ్చిన వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు. సభలో మండల విద్యాధికారులు లక్ష్మన్న, శంకర్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, మోహన్ రెడ్డి, కార్యదర్శి పాతి రెడ్డి, వెంకటేశులు, అగ్రికల్చర్ ఆనంద్ రాజు, స్వరూప్ కుమార్ మరియు వందలాది విద్యార్థులు, స్థానికులు పాల్గొని మోసెస్ ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమం ముగింపులో మోసెస్ అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# కూటమినేతలకు మంచి బుద్ధిని ప్రసాదించాలి

- రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకునే స్థాయికి చంద్రబాబు దిగజారిపోయారు
- కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైకాపా నాయకులు



పులివెందుల– సూర్య వాస్తవం: తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై అసత్య, విష ప్రచారాలు చేస్తున్న కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని, రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకునే స్థాయికి చంద్రబాబు దిగజారిపోయారని కూటమి ప్రభుత్వ తీరును వైకాపా నాయకులు ఎండగట్టారు. తిరుమల లడ్డు వ్యవహారానికి సంబంధించి సిట్ దర్యాప్తులో ఎటువంటి కల్తి జరగలేదన్న నివేదికను స్వాగతిస్తూ పులివెందుల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో పులివెందుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి స్వామివారిని ప్రార్థిస్తూ, ప్రజల మనోభావాలను దెబ్బతీసే తప్పుడు ప్రచారాలను ఇకనైనా ఆపాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంపై, కలియుగ వెంకటేశ్వర స్వామి పైన ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు నాయుడు నోటికొచ్చినట్లు మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని ఎలాంటి అవగాహన లేకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసం వైయస్ఆర్ సీపీపై బురద జల్లాలనే ఉద్దేశంతో లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని అబద్ధపు ఆరోపణలు చేయడం హిందూ ధర్మాన్ని అవమా నించడ మేనని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సాంబశివారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, అంబకపల్లె బాబు రెడ్డి, కౌన్సిలర్ భార్గవి, దాసరి చంద్రమౌళి, రసూల్, హరి, టెంకాయల శీను మరియు ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.



# రూ.5 కోట్లతో
# నూతన గుత్తి బస్టాండ్ శంకుస్థాపన

- ప్రజా భాగస్వా మ్యంతో ఘనంగా నిర్వహణ



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపర్చే లక్ష్యంతో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 కోట్ల నిధులతో నూతన బస్టాండ్‌ని ర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు అండ్ వాణిజ్య శాఖ జిల్లా ఇంచార్జ్, మంత్రి టీజీ భరత్, గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాష్ట్ర కార్మిక సంక్షేమం బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్,పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు, జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వాసగిరి మణికంఠ, ముఖ్య అతిథులుగా పాల్గొని శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, అలాగే గుత్తి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు మాట్లాడుతూ నూతన బస్టాండ్ నిర్మాణంతో గుత్తి పట్టణానికి మరింత అభివృద్ధి సాధ్య మవుతుందని, ప్రయాణికులకు ఆధు నిక వసతులు అందుబాటులోకి వ స్తాయని,కూటమి ప్రభుత్వం ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని అ భివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు



చేస్తోందని తెలిపారు. నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తయితే గుత్తి పట్టణం మరింత శోభాయ మానంగా మారి,ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందనున్నాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షులు బద్రివలి, గుత్తి పట్టణ కన్వీనర్ ఎంకే చౌదరి, గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గుర్రాల ప్రతాప్, గుత్తి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చికెన్ సీ నా,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పాటిల్ సురేష్, మండల అధ్యక్షుడు చిన్న వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, కార్యదర్శి మిద్దె ఓబులేసు, బిజెపి పట్టణ అధ్యక్షులు వెంకప్ప,గుత్తి పట్టణ మోర్చా మహిళ అధ్యక్షురాలు కందుల హేమలత, గుత్తి పట్టణ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్
# నూతన కార్యవర్గం ఎన్నిక



**పామిడి– సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా పామిడి పట్టణంలోని మండల విద్యాశాఖాధికారి(ఎంఆర్‌పిఎస్) కార్యా లయంలో శనివారం ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎందుకు పరిశీలకులుగా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, అలాగే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సూర్య నాగిరెడ్డి, ఎన్నికల అధికారులుగా శంకరయ్య మస్తాన్‌లు నిర్వహించారు. ఈ సంఘానికి గౌరవ అధ్యక్షులుగా అల్లా ప్రకాష్ అధ్యక్షులుగా వెంకట కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య ఉపాధ్యక్షులుగా కిరణ్ ప్రసాద్ ప్రిష్కిల్లా జాయింట్ కార్యదర్శిగా రామ్మోహన్ జిల్లా కౌన్సిలర్లుగా శంకరయ్య రామ్మోహన్, అల్లాబకాష్, మస్తాన్, రమేష్ రెడ్డి, రామాంజనేయులు, లక్ష్మీ రాజా, నాగారాజు గుప్త, విజయశాంతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్ బాబు రాజేష్ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలకు ఏపీటీఎఫ్ (1938) ఎల్లవేళలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన కార్యవర్గానికి మండల వ్యాప్తంగా ఉన్న పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల ముంగిటకే పింఛను

- అవ్వతాతల ముఖాల్లో ఆనందం
- పెన్షన్లు పంపిణీ చేసిన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి– సూర్య వాస్తవం :** మదనపల్లి నియోజకవర్గంలో నేడు పండుగ వాతావరణంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా కుమారుడు జునైద్ బాషా తో కలిసి మదనపల్లి పట్టణంలోని నేటి త్యాగరాజు వీధి, కోళ్లబైలు కాలనీలలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అవ్వతాతలకు, వికలాంగులకు పెన్షన్ అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, పేదల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్లను నేరుగా లబ్ధిదారుల చేతుల్లో పెట్టి భరోసానిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఖాన్, కౌన్సిలర్ తులసి రామకృష్ణ,అరుణ్,కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో ఇంటి వద్దకే వృద్ధులకు పింఛన్లు



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వంలో వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి ఒకరోజు ముందే పెన్షన్లను ప్రభుత్వం అందిస్తోందని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అప్పకొండయ్య గారి పల్లి చింతకుంటపల్లి గంగన పల్లి గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు వృద్ధులకు 4000 రూపాయలు భరోసా ఇచ్చి వెంటనే అమలు చేశారని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతే కాకుండా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో గ్రామాల్లోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి అమీర్ భాష ఎనమల విశ్వనాథ్ రెడ్డి యాదవ్ కావలి ఆంజనేయులు బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణ ముక్తార అహ్మద్ అన్వర్ రిజ్వాన్ అహ్మద్ అలీ రెడ్డప్ప రెడ్డి యాదమూర్తి రెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే అన్నిటిలోనూ రాణించాలి




**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** విద్యార్థి దశ నుంచి చదువుతోపాటు అన్నిట్లోనూ రాణించాలని లక్కిరెడ్డిపల్లి ఎస్సై జి.శోభా పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లిలో మనీషా హైస్కూల్లో ఫేర్వెల్ డేకి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఇతిహాసాలు రామాయణం భారతంతో పాటు భరత నాట్యం కూచిపూడి ఇతర నాట్యాలు నేర్చుకోవడం వల్ల జీవితంలో అది ఒక భాగం అవుతుందని ఆమె అన్నారు. విద్యతోపాటు అన్ని రంగాలలో ప్రావీణ్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే కష్టపడి చదివి 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించి కుటుంబాలకు పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చైతన్య రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 3న గంగమ్మ జాతర వేలం పాట

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** ఫిబ్రవరి నెల16, 17, 18 తేదీలలో జరగబోవు అనంతపురం గంగమ్మ జాతరకు సంబంధించి టోల్గేట్, విడి దినాలలో ఫలహారాలు ఐస్ క్రీమ్ సంబంధించి వేలంపాట ఫిబ్రవరి 3వ తేదీన గంగమ్మ జాతరలో నిర్వహిస్తున్నట్లు గంగమ్మ ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు. పాటలో పాల్గొనేవారు ముందుగా 50 వేల రూపాయల డిపాజిట్ చేసి పాటలో పాల్గొనాలని అన్నారు. పాట దక్కించుకున్న వారు మొత్తం రుసుము చెల్లించాల న్నారు. వేలంపాట దేవాలయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలిపారు.

## గుండె సంబంధిత ఇంజెక్షన్లపై అవగాహన





**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే కీలకమైన ఇంజెక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప, ప్రముఖ వైద్యులు డాక్టర్ రోహిణాత్ ప్రత్యేకంగా వివరించారుఈ సందర్భంగా మాట్లాడుతూ గుండె పోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో సరైన ఇంజె క్షన్ ఇవ్వడం వల్ల ప్రాణాలను కాపా డవచ్చని తెలిపారు. గుండె నొప్పి, ఛాతిలో మంట, ఊపిరి ఆడకపోవడం, ఎడమ చేతికి నొప్పి వంటి లక్ష ణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుం డా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అపోహలు నమ్మకుండా ప్రభుత్వ వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె సంబంధిత అత్యవసర చికిత్సలకు అవసరమైన ఇంజెక్షన్లు, మందులు,వైద్య సదుపాయాలు అం దుబాటులో ఉన్నాయని స్పష్టంగా తెలిపారు. గ్రామ స్థాయి, మండల స్థాయిలో ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గుత్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు గుండె ఆరోగ్యంపై స్పష్టమైన సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల ప్రజల్లో గుండె వ్యాధులపై అవగాహన పెరిగి, సమయానికి చికిత్సపొందే అవకాశం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )